సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 11 మార్చి 2024 | పేజీలు 14



ప్రజలకు మంచి చేయడమే

# పొత్తు ధర్మం

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

అరాచక పాలనను అంతమొందించడానికి మూడు పార్టీల కలయిక

టిడిపి, జనసేన, బిజెపి కలిస్తే వైసిపి భూస్థాపితమే

ప్రజల కోసమే ఈ పొత్తుల నిర్ణయం... ప్రజలు కూడా స్వాగతిస్తున్నారు

మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

03

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను అంతమొందించడానికి టిడిపి, జనసేన, బిజెపిలు కలిశాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు.



కియా కార్ మేడిన్ అనంతపురము అని

# గర్వంగా చెబుతున్నాం



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

మన లక్ష్యం బై బై వైసిపి

టిడిపికి కంచుకోట అనంతపురం జిల్లా

ఎంతోమంది రాజకీయ నాయకులను తీర్చిదిద్దిన గడ్డ అనంతపురం

కష్టాన్ని నమ్ముకున్నవాసులు అనంతపురం వాసులు

కియా కార్లు మేడ్ ఇన్ అనంతపురం అని గర్వంగా చెప్పే స్థాయికి తెలుగుదేశం పార్టీ కరువు జిల్లా అయిన అనంతపురం ను అత్యంత ఉన్నతంగా తీర్చిదిద్దిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన శంఖారావం సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి ఆలయం ఉన్న పుణ్యభూమి అనంతపురం జిల్లా అని ఆయన కొనియాడారు. రాళ్లను రత్నాలుగా మార్చే గొప్ప మనసున్న ప్రజలు అనంతపురం వాసులని, కష్టాన్ని నమ్ముకున్న ప్రజలు అనంతపురం వాసులని తెలియజేశారు.



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఎవరికోసమో ఎదురు చూడకుండా సహాయం కోసం వచ్చిన వారికి సాయం చేసే మనస్తత్వం ఇక్కడి ప్రాంత వాసులదని తెలిపారు. నార్త్ కొరియాలో ఒక నియంత ఉన్నాడు అతని పేరు కిమ్. ఏపీలో ఒక నియంత ఉన్నాడు అతని పేరు జిమ్. నార్త్ కొరియా నియంత జిమ్ 17 ప్యాలెస్ లు కట్టుకున్నాడు. ఏపీ నియంత జిమ్ 6 ప్యాలెస్ లు కట్టుకున్నాడు. నార్త్ కొరియా కిమ్ సొంత అన్న, బాబాయ్ ని లేపేశాడు. ఏపీ నియంత జిమ్ సొంత బాబాబ్ ని గొడ్డలితో నరికి లేపేశాడు. సొంత చెల్లి, తల్లిని గెంటేశాడు. నార్త్ కొరియా కిమ్ వీడియో గేమ్ లు అడతాడు..ఏపీ జిమ్ పబ్జీ గేమ్ లు ఆడతాడు. నార్త్ కొరియా కిమ్ కల్తీ మద్యం తయారీ, దొంగ నోట్లు, సిగరెట్లుతో అక్కడి జనాల్ని బానిసనలు చేశాడు. ఏపీ జిమ్ కల్తీమద్యం, గంజాయితో ప్రజల్ని పీడిస్తున్నాడు. కిమ్ 340 మందిని చంపి వేలాది మందిని జైల్లో పెట్టాడు. ఏపీ జిమ్ కూడా దొంగ కేసులు పెట్టి వందలాది మందిని జైల్లో పెట్టాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై కేసులు పెట్టాడు. దళిత డాక్టర్ సుధాకర్ ను ఎలా చంపాడో మనమంతా చూశాం. ఆయన ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీలు అడిగితే వారిని

03 పేజీలో

రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం

# అధికారంలోకి వస్తుంది



కళ్యాణదుర్గం టిడిపి ఇన్చార్జ్ అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

మరో రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ఎదురుచూస్తున్నారని కళ్యాణదుర్గం టిడిపి ఇన్చార్జ్ అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. కళ్యాణ దుర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన ప్రసంగించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. నియోజకవర్గానికి సాగు తాగునీరు అందించే దిశగా భైరవాణి తిప్ప ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని పునర్ నిర్మించేందుకు చొరవ చూపిస్తానన్నారు. అందరి సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ప్రజా మద్దతు అవసరమని ఆయన తెలియజేశారు. ప్రజా మద్దతు కోసం పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున కలసి రావాలని కోరారు. అందరి సహకారంతో రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లకు కానుకగా అందిస్తామన్నారు.



కథనాలతో భయపడే ప్రసక్తి లేదు

వాస్తవాలు తాడపత్రి ప్రజలకు పూర్తిగా తెలుసు

తాడిపత్రి మున్సిపల్ పరిధిలో

# ప్రతి ఒక్క కౌన్సిలర్ మున్సిపల్ చైర్మనే...

వైద్యం వికటించి ప్రాణాలతో చెలగాటమాడుతున్న సోదరుడికి వత్తాసు

పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ :

తాడపత్రి మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ గా గెలిచిన ప్రతి ఒక్క వారు ఒక చైర్మన్ తో సమానమని వ్యవహారంతో మున్సిపాలిటీ తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం. తెలుగుదేశం పార్టీ ప్రతి కౌన్సిలర్ కు తన ప్రత్యేక గుర్తింపును అందించింది. వారి వ్యవహారం పట్టణంలోని ప్రతి ఒక్క ప్రజలకు తెలుసు. కేవలం అసత్య ప్రచారాలను ప్రచురితం చేసినంతమాత్రాన ఎవరూ భయపడే ప్రసక్తి లేదు. బడ్జెట్ సమావేశానికి ఎవరు హాజరు కావాలో తెలియని తంతు నీదా నాదా. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో

మిగతా 02 ››

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జెసి.పవన్



# పవనన్నకు అపూర్వ స్వాగతం

ఉత్సాహం నింపిన పవనన్న కార్యకర్తల కేరింతలు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

జెసి పవన్ రెడ్డికి ఆయన అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. జిల్లాకు చేరుకున్న ఆయనకు జిల్లా సరిహద్దు ప్రాంతమైన ఊబిచర్ల వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్‌తో

మిగతా 04 ››

# ఒకే ఒక్కడు

ప్రతి గుండె చప్పుడు విన్నాడు. ప్రతి పేదవాడికి తోడుగా నిలిచాడు.



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు

మెట్టు గోవిందరెడ్డి

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాయదుర్గం నియోజకవర్గం రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామంలో

మిగతా 02 ››

# గంగవరంలో 'ఇంటింటికి మన విశ్వన్న' కార్యక్రమానికి విశేష స్పందన

### మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికు ఘన స్వాగతం పలికిన ప్రజలు

### పులవర్షం కురిపించిన యువత, హారతులు పట్టిన మహిళలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన 'ఇంటింటికి మన విశ్వన్న' ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. యువత పులవర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందో తెలుపుతూ మరోసారి తనను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా కట్ట కూడలి లో ఆయన మాట్లాడుతూ కులం, మతం తేడా లేకుండా పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గంగవరంలో కోట్లాది రూపాయలు అర్హులైన లబ్దిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఇంత మంచి పరిపాలన అందిస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థిగా శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోజా, ఎంపీపీ పెద్దన్న, వాల్మి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు మచ్చన్న, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు త్రిలోక్ రెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ నెంబర్ చిన్న మస్తాన్, సీనియర్ నాయకులు నంజుండప్ప, గ్రామ నాయకులు రవి, నరసింహప్ప, జలీల్ రామాంజనేయులు, సునీల్, శివప్ప, రాము, చిన్న వీరా, హనుమంత రాయుడు, సూరప్ప, గంగన్న, ఎర్రిస్వామి, తిప్పయ్య, వెంకటేశులు, నరసన్న, కర్ణాకర్ వైస్సార్సీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రథచక్రాలు ప్రగతి బాటలో నడవాలంటే... కేంద్రంతో కలిసి తెదేపా ముందుకు సాగాలి

### ఉరవకొండ శంఖారావం కార్యక్రమంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి కుప్పకూలిపోయిందని, ముఖ్యమంత్రి జగన్ చేతకాని, ఆలోచన లేని చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మూడు నెలలు కూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొందని, ఆర్థిక రథచక్రాలు ప్రగతి బాటలోకి నడవాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంతో కలిసి ముందుకు సాగడం అన్ని రకాల శ్రేయస్కరమని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఏర్పాటుచేసిన శంఖారావం కార్యక్రమంలో పయ్యావుల కేశవ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెదేపా, భాజపా, జనసేన కలయిక రాష్ట్రానికి మేలైన కలయిక కాబోతుందని తెలిపారు. మరో 3, 4 రోజుల్లో ఎన్నికల షెడ్యూలు విడుదల కాబోతుందని, తెదేపా శ్రేణులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకో జగన్ ను ఓడించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్యకర్తల మనోభావాలను తెలుసుకునేందుకు యువనేత లోకేష్ శంఖారావం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధితో సంపదను సృష్టించి తద్వారా వచ్చిన ఆదాయాన్ని పేదలకు పంచడం చంద్రబాబు సిద్ధాంతమని కితాబిచ్చారు. చేతకాని ముఖ్యమంత్రి జగన్ అప్పులు చేసి పంచడంతో రాష్ట్రం ఆర్థికంగా చిదిగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల ఉద్యోగులు జీతభత్యాలు పెరిగితే జగన్ పాలనలో ఒకటో తేదీ జీతాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 20వేల మంది పేదలకు ఇళ్లపట్టాలు, అన్ని చెరువులకు నీరు అందించినట్లు చెప్పారు. జలదీక్ష చేసి మూడు నెలల్లో నీరు ఇస్తామన్న జగన్ ఐదేళ్లు గడచిన కనీసం 3 ఎకరాలకు నిరువలేదని, కనీసం మూడు తట్టల మట్టి తీయలేదని విమర్శించారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ ను ఓడించేందుకు ఆత్మహత్యలు చేసుకున్న రైతులు, నిరుద్యోగులు, చేనేత కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. వైకాపాలనలో దగా పడ్డ దళితులు, వెనకబడిన వర్గాలు జగన్ ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ను ఓడించడానికి తన తల్లీ, చెల్లి, తో పాటు ఐదు కోట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. గెలిచినా, ఓడినా 20 ఏళ్లుగా ఉరవకొండ ప్రజలతో నా అనుబంధం కొనసాగుతూనే ఉందని గుర్తు చేశారు. ఉరవకొండ గెలుపుతో పాటు రాష్ట్రంలో తెదేపా కూటమి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోందని, అన్ని సర్వేలు తెదేపా భాజపా జనసేన కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రాబోతున్నట్లు స్పష్టం చేస్తున్నాయని ఎమ్మెల్యే కేశవ్ తెలిపారు. మనది వసుదైక కుటుంబం అని పొర పొచ్చాలు పక్కన పెట్టి తెదేపా కూటమి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని శాసనసభ్యులు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

# జగనన్న పథకాలతో ప్రతి ఇంటిలో చిరునవ్వులు

### శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు



**శింగనమల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని వీరాంజనేయులు అన్నారు. శింగనమల మండలం చక్రాయపేట, పోతురాజు కాలువ గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన గురించి ఆరా తీశారు. ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు మళ్ళీ అందాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోడానికి వైఎస్ఆర్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. 2014 లో చంద్రబాబు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలని మోసం చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రక్క రాష్ట్రాల వాగ్దానాలను మేనిఫెస్టోలో పెట్టి ప్రజలని మోసం చేయటానికి మళ్లీ వస్తున్నార న్నారని వాటిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని ప్రజల ఇంటి వద్దకే అందించారన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ఆర్ సిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కౌన్సిలర్

# మున్సిపల్ చైర్మనే...

మొదటి పేజీ తరువాయి

అనేక కార్యక్రమాలను చేపట్టి వాటి ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. జర్నలిస్ట్ గా ఉంటూ అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడిపించుకునే స్థాయి నీది. ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం నిత్యం పాటుపడే వ్యవహార శైలి మాది. అక్రమ రతలతో ప్రజా క్షేత్రంలో నిలిచే వారిని ఎదుర్కోవడం అంత సులువు కాదు. ఆక్యుపెంచర్ చేస్తానని చెప్పి ప్రజల ప్రాణాలతో చెలగటమాడుతున్న నీ సోదరుడు శస్త్ర చికిత్సల పేరుతో ఎంత మందిని మోసం చేశాడు జగమెరిగిన సత్యం. వాటి వివరాలు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. వందల సంఖ్యలో అతను నిర్వహిస్తున్న వైద్య కేంద్రం ఎదుట బాధితులు నిరసనలు వ్యక్తం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అతనిని రక్షించేందుకు ఇలా ఎలా పడితే అలా రాసేందుకు పత్రిక అడ్డుపెట్టుకొని మొత్తం వ్యవహారాన్ని కొనసాగిస్తున్నావు. కనీస వైద్య అర్హత కూడా లేకుండా ఎలాంటి అనుమతులు లేని నీ తమ్ముడు ఎన్ని శస్త్ర చికిత్సలు చేశాడు అవి వికటించి ఎంతమంది ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు పట్టణంలోని ప్రతి ఒక్కరికి తెలుసు. నకిలీ సర్టిఫికెట్ తో ల్యాబ్ టెక్నీషియన్ కాస్త వైద్యుడి అవతారం ఎత్తాడు. అతనికి అండదండలుగా వ్యవహరిస్తున్న వారు ఎవరో తాడపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా తెలుసుననే వాస్తవాన్ని తెలుసుకోండి. వైద్యం వికటించి ఎంతోమంది వికలాంగులుగా చేసిన నీచ చరిత్ర నీ తమ్ముడిది వాస్తవాలు తెలుసుకో కాళ్లు నయం చేస్తానని కంటిని రక్షిస్తానని ఎలాంటి అనుమతులు లేకుండా శస్త్ర చికిత్సలు చేసి కాళ్ళను విరగ్గొట్టి కళ్ళను కంటి చూపును పోగొట్టిన ఘనుడు నీ తమ్ముడు ఇది వాస్తవం కాదా నిన్ను నువ్వు ప్రశ్నించుకో...

### అక్రమార్జనకు కాదేది సాధ్యం..

అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అనే తీరు ఆ పత్రికకు చెందిన జర్నలిస్టుది. ఇటీవల ఆ పత్రికలో బాధ్యతలను స్వీకరించి గతంలో తమకు నోటిలో నాలుకగా వ్యవహరించిన ఆయన ఇప్పుడు పిచ్చి రాతలు అసత్య ప్రచారాలు రాసుకుంటూ ప్రజల్లో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాడు. పట్టణంలో అక్రమంగా ఇంటిని నిర్మాణం చేసి దానిని రక్షించుకునేందుకు ఎన్నో పాట్లు పడ్డాడు. ఆర్డిటి సంస్థ నిర్మించిన ఇళ్ల నిర్మాణాలలో వాటిలో ఎన్ని ఇల్లు తన పేరు మీద బినామీగా రాయించుకున్నాడు అనే వాటికి లెక్కే లేదు. ఇతను నేడు తన రాతలతో ప్రశ్నించడం ఏంటని సభ్య సమాజం తలదించుకునేలా అతని వ్యవహారం ఉంది. కేవలం తాను సంపాదించిన అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకు పత్రిక విలువలను పక్కనపెట్టి నీచ నికృష్ట వ్యవహారానికి తెరలేపడం ఏంటో పట్టణంలోని ప్రతి ఒక్క ప్రజలకి తెలుసు. అక్రమ సంపాదనకు కేరాఫ్ గా ఉన్న నువ్వు ఇష్టానుసారంగా వార్త కథనాలు ప్రచురిస్తే వాటిని ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నాం అని ప్రతి ఒక్కరు స్పష్టం చేస్తున్నారు.

# ఒకే ఒక్కడు

మొదటి పేజీ తరువాయి

2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా 23 వ రోజు "ఇంటింటికి మెట్టు" కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటిని సందర్శిస్తున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి. రాబోయే ఎన్నికలలో భారీ మెజారిటీతో రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి ని గెలిపించుకుందాం అంటూ ప్రతీ గడపలోను ఆడపడుచుల ఆశీర్వాదాలు జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు ప్రతీ గడపకు అందుతున్న సంక్షేమంతో మళ్ళీ జగనన్నే కావాలి,మన మెట్టు గోవింద రెడ్డి రావాలి అనే నినాదంతో మారుమ్రోగుతున్న పల్లెలు.ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని తప్పక తీరుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని ఓదార్చిన వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ యర్రగుంట గ్రామం అంబేద్కర్ కాలనీలో వైఎస్సార్సీపీ కార్యకర్త హరిజన హనుమంతు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీ రాధా కేశవరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఏపీ ఐఐసీ మాజీ చైర్మన్ మరియు రాయదుర్గం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆదివారం యర్రగుంట గ్రామం చేరుకొని వైసీపీ కార్యకర్త మృతుడు హనుమంతుకు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో మీరు అధైర్య పడవద్దు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, సర్పంచ్ వన్నూరమ్మ, వైసీపీ నాయకులు హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ యన్నప్ప.హనుమంతు పాల్గొని నివాళులు అర్పించారు.

# అనంత రోడ్లను చూసి చలించిపోయా! : నారా లోకేష్

### శంఖారావం సభకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గంలో జరుగు నున్నటువంటి తెలుగుదేశం పార్టీ శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్నందుకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ పాల్గొనేందుకు ఉరవకొండ నుండి రాయదుర్గానికి వస్తున్న దారిలో రోడ్డు దుస్థితి చూసి చలించిపోయారు. సెల్ఫీ దిగారు. హనుమాపురం దగ్గర ఆ గ్రామ సర్పంచ్ జయరామ్ చౌదరి, శరభన్న గౌడ ఆధ్వర్యంలో లోకేష్ కు పూల గుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. మాల్యం దగ్గర ఎండిపోయిన పొలాలను చూసి లోకేష్ కిందికి దిగి ఈ ప్రభుత్వములో రైతులు మిగిలేది కన్నీలేనంటూ ఎండిన పొలాలలో బీడువారిన పొలాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అంటూ ఇంకా కొద్ది రోజులు మాత్రమేనని అన్నారు. గత 50 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు నీరు లేక ఎండిన పంటలు గుంతల రోడ్లు చూసి చలించిపోయారు. ఐదేళ్ల జగన్ పాలనలో పట్టుమని పది ఎకరాలకు కూడా సాగునీరు అందించే లేదన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లక్షలాది మంది రైతులు జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. సెల్ఫీ తీసుకున్నారు. కనేకల్ స్థానిక శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం దగ్గర తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాయదుర్గం శంఖారావు సభకు కనేకల్ నుండి పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, ఆనంద్ రాజులు, బిటి రమేష్ బాబు, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, రైతు డిపో చాంద్ భాషా, వెంకటేశులు చౌదరి, నెంబర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయడమే పొత్తు ధర్మం

మొదటి పేజీ తరువాయి

అనంతపురంలోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి రాష్ట్ర ప్రయోజనాల కోసం పరితపిస్తోందని.. ఇక్కడ ప్రజల కు మంచి జరగాలన్నదే ఆలోచన అని అన్నారు  అందుకే 2014 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిశాయని గుర్తు చేశారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్ని వర్గాల వారు ఈ ప్రభుత్వ వైఖరితో విసిగిపోయార న్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలన పోవాలంటే ఖచ్చితంగా మరోసారి 2014 పరిస్థితులు రిపీట్ కావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఈ ఆలోచనతోనే బిజెపితో కలిశారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని.. అప్పులాంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని మార్చారని విమర్శించారు. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగాయన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్నంత మాత్రాన మైనారిటీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2014 నుంచి 19 వరకు మైనార్టీలకోసం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఆమె గుర్తు చేశారు. ఇది కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టుకున్న పొత్తు అని అన్నారు. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, సుబ్బారెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన అన్ని అంశాలను సాధించుకుంటూ.. అన్ని వర్గాలకు న్యాయం చేసి.. రాష్ట్రాన్ని కాపాడుకోవటమే ఈ పొత్తు యొక్క ఉద్దేశం అని సునీత అన్నారు.

# మాజీ ప్రిన్సిపాల్ దారుణ హత్య

## అనంతపురం జేఎన్టీయూ వద్ద ఘటన

## మేనల్లుడే దారుణంగా హత్య చేసిన వైనం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని జేఎన్టీయూ సమీపంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మూర్తి రావు ఒఖలే(59)  ను ఆయన మేనల్లుడు ఆదిత్య అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఇటీవలే తన పదవికి రాజీనామా చేసి జేఎన్టీయూ ముఖద్వారం ఎదురుగా ఉన్న విద్యా వెల్ఫేర్ అసోసియేషన్ అనే కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. కార్యాలయానికి చేరుకున్న ఆయన మేనల్లుడు ఒక్కసారిగా విచక్షణ రహితంగా ఆయన పై దాడికి ఎగబడ్డాడు. దీంతో ఆయన తన కార్యాలయంలోనే రక్తపు మడుగులో విగత జీవిగా పడిపోయాడు. దీంతో పెద్ద ఎత్తున కేకలు వినిపించిన నేపథ్యంలో అక్కడికి చేరుకున్న స్థానికులు విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్కు అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న వన్టౌన్ సిఐ రెడ్డప్ప సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ అంశానికి సంబంధించి పాత కక్షలు ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. విచక్షణ కోల్పోయిన యువకుడు ఆయనపై అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేసినట్లు ఆయన వెల్లడించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మండల వైసీపీ నాయకులు టిడిపిలోకి వెళ్తారా... రోజురోజుకి యాడికిలో పుకార్లు షికారులు కొడుతున్నాయి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని వైసిపి నాయకు లు టిడిపి తీర్థం పుచ్చుకుంటారా అని ప్రజల్లో ఉత్కంఠత తెరలేపింది. కొంతమంది వైసిపి నాయకులు టిడిపిలోకి వెళ్తారంటూ ముహూర్తం ఖరారు చేస్తున్నారంటూ వాడివేడిగా ప్రజల్లో చర్చలు కొనసాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా యాడికి ఉపసర్పంచ్ గత కొంతకాలంగా ఎమ్మెల్యే ప్రోగ్రామ్లకు కానీ ప్రచారాలకు కానీ హాజరు కాకపోవడం పుకార్లకు మరింత అనుమానాలకు లేకపోలేదు. మండల వైసీపీ నాయకులు టిడిపిలోకి జంప్ అయితే యాడికి లో వైసీపీ పరిస్థితి ఏంటి అని మరికొందరు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రజల్లో ఈ టెన్షన్ మరింత అటెన్షన్ గా మారుతుంది. ఒక ఉపసర్పంచ్ మరో నాయకుడు కూడా ఆయన వెంటనే నడుస్తారా అన్నది ప్రజల్లో సందేహం తలెత్తుతుంది. ఏది ఏమైనా ఈ అనుమానాలకు తెరదించాలంటే వైసిపి నాయకులు టిడిపిలోకి ఎప్పుడు ఎక్కడ ఏమిటి అని చెప్పకుండా నివురు కప్పిన నిప్పుల వ్యవహరిస్తున్నారు. ఏదేమైనా టిడిపికి మరింత బలం చేకూరే అవకాశాలు లేకపోలేదు వైసీపీకి గట్టి దెబ్బ తగిలిందా లేదా వైసీపీలోనే కొనసాగుతారా అంటూ ప్రజల్లో సందేహాలు కొనసాగుతున్నాయి. వైసీపీ నాయకులు మేము వైసీపీలోనే ఉంటామని చెప్పే వరకు  ప్రజల్లో ఉత్కంఠ సాగుతూనే ఉంటుంది అసలు టిడిపిలోకి ఎందుకు పోవాలి, ఏమిటి ఎక్కడ తప్పు జరుగుతుంది. ఎమ్మెల్యేకు స్థానిక నాయకులకు మధ్య ఈ కోల్డ్ వారేమిటి ఇది మధ్య ఎందుకు విభేదాలు తలెత్తుతున్నాయి అంటూ కొంతమంది వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. అధికారంలో ఉన్న మరోసారి అధికారంలోకి రాబోతున్న ప్రభుత్వం వదిలి ఎందుకు పక్క పార్టీ వైపు చూపులు చూస్తున్నారని చేయలేకపోలేదు. మండల ఒకరకంగా కోడువార్ నడుస్తుంది మరొక 40 రోజుల్లో ఎన్నికలు పెట్టుకొని ఇలా పార్టీలు మారడం ఏంటండీ ప్రజలు వైసిపి నాయకులు చర్చలు కొనసాగిస్తున్నారు. మండల స్థాయి నాయకులు ఎన్నికల సమయంలో ఇలా టిడిపి తీర్థం పుచ్చుకోవడానికి అడుగులు వేస్తున్నారు. అంటే ఏం జరిగి ఉంటుందని ప్రజలు చర్చలు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా మరొక వారంలో టిడిపి కండువా కప్పుకోవడానికి వైసిపి నాయకులు సిద్ధపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కియా కార్ మేడిన్ అనంతపురం అని గర్వంగా చెబుతున్నాం

మొదటి పేజీ తరువాయి

చితక బాది జైలుకు పంపాడు. ఏకంగా నార్త్ కొరియా కిమ్ తన చుట్టున్నవాళ్లకు మంచి భవనాలు కట్టి డబ్బులు దోచిపెడతాడు. ఏపీ జిమ్ జగన్ కూడా పనికిమాలిన సలహాదారులకు కోట్లు రూపాయలు తగలబెడుతున్నాడు. మీ దగ్గర సెల్ ఫోన్ లు ఉన్నాయి...డిస్కవరీ యాప్ కు వెళ్లండి. నార్క్ కొరియా డార్క్ సీక్రెట్ అని టైప్ చేస్తే ఇవన్నీ వస్తాయి. ఏపీ నియంత జిమ్..ఆయన ఎవరో అర్థమైందా రాజా? ఆయనే ఏపీ సీఎం సైకో జగన్. ఈ రోజు ఈ రాయదుర్గం వేదిక ద్వారా ఛాలెంజ్ విసురుతున్నా. జగన్ టైం, డేట్ ఫిక్స్ చేయ్..సాక్షి పత్రిక, టీవీ తీసుకునిరా. నువ్వు తెచ్చిన బూమ్ బూమ్ తెచ్చిన షాపుల దగ్గరకు వెళ్లి జనం ఏం మాట్లాడుకుంటున్నరో చూద్దాం... వస్తావా జగన్?జగన్ రోజూ ఏం తాగుతాడు? ...ప్రజల రక్తం తాగుతాడు. రోజూ ఒక్కో క్వార్టర్ బాటిల్ నుండి రూ.25 జె.ట్యాక్స్ వసూలు చేస్తున్నాడు. ఇలా నెలకు రూ.750, యేడాదికి 9 వేలు, 5 ఏళ్లలం రూ.45 వేలు వసూలు చేస్తున్నాడు. ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో 100 లాగుతున్నాడు. అనకాపల్లిలో ఒక తల్లి కలిసి 3 క్వార్టర్ బాటిల్ తెచ్చి చూపించింది...ఈ క్వార్టర్ బాటిల్స్ కు మా ఇంట్లో ముగ్గరు బానిసలై చనిపోయారు..ఇంట్లో పెద్దదిక్కు లేకుండా పోయారంది. ఆ క్వార్టర్ బాటిల్ ను టెస్టింగ్ కు పంపితే...పురుగుల మందు పంట పొలాలకు కొడితే చనిపోతాయో, లేదో తెలీదు కానీ ఈ మందు కొడితే మాత్రం పురుగులన్నీ చనిపోతాయని చెప్పారు. ఈ సైకో జగన్ అద్భుతమైన కటింగ్, ఫిటింగ్ మాస్టర్. రెండు బటన్లు ఉంటాయి. బులుగ్ బటన్ నొక్కి రూ.10 వేస్తాడు...ఎర్రబటన్ నొక్కి రూ.100 లాగుతాడు. జగన్ ఫిటింగ్ మాస్టర్....కరెంట్ ఛార్జీలు 9 సార్లు, బస్సు ఛార్జీలు 3 సార్లు పెంచి బాదుడే బాదుడు. ఇంటి పన్ను, చెత్తపన్ను, నిత్యవసర సరుకుల ధరలు పెంచి, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచి బాదుడే బాదుడు. జగన్ కటింగ్ మాస్టర్ కూడా... అన్నా క్యాంటీన్, పెళ్లికానుక, పండగ కానుక ఇలా 100 రకాల సంక్షేమ పథకాలు రద్ద చేశాడు ఈ సైకో జగన్. అందుకే ప్రజల పడుతున్న కష్టాలు చూసి చంద్రబాబు, పవన్ కలిసి సూపర్-6 ప్రకటించారు. టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం వచ్చాక 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. బడికి పంపే ప్రతి బిడ్డకు యేటా రూ.15 వేలు ఇస్తాం. ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తాం. యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. 18-59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు రూ.1500 ప్రతినెలా అందిస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద యేటా రూ.20 వేలు అందిస్తామన్నారు.  జగన్ ను సూటిగా ప్రశ్నిస్తున్నా...5 ఏళ్లుగా బీసీలకు నువ్వు పొడించిందేంటి..పీకిందేంటి?బీసీల 30 పథకాలు రద్దు చేశారు..26 వేల మందిపై అక్రమంగా కేసులు బనాయించారు. 300 మంది బీసీలను కిరాతకంగా చంపించారు అన్నారు. అమర్నాథ్ గౌడ్, చంద్రయ్య, జాలయ్య, నందం సుబ్బయ్య లాంటి వారిని చంపించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించాడు. బీసీలకు రావాల్సిన రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. అందుకే బీసీ డిక్లరేషన్ తీసుకొచ్చాం. దీని ద్వారా 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ ఇవ్వబోతున్నాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో బిసి రక్షణ చట్టం తీసుకురాబోతున్నాం. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. స్థానిక సంస్థల్లో జగన్ తగ్గించిన రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం.  ఆదరణకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేసి పనిముట్ల అందిస్తాం. చందన్న బీమా 10లక్షలకు పెంచుతాం. బీసీల ఇళ్లల్లో పెళ్లిళ్లు జరిగితే రూ.లక్ష పెళ్లి కానుక ఇస్తాం. పాదయాత్రలో లక్షలాది మంది బీసీలను కలిశాను. ఆరు నెలలకు ఒక కుల ధృవీకరణ పత్రం కావాల్సి వస్తోంది శాశ్వత పత్రం కావాలని అడిగారు. అందుకే మన ప్రభుత్వం ఏర్పడ్డాక శాశ్వత కుల ధృవీకరణ పత్రం ఇస్తాం. పెండింగులో ఉన్న బీసీ భవనాలు పూర్తి చేస్తామన్నారు. అనంతపురం జిల్లా టీడీపీ కంచుకోట. మా కుటుంబాన్ని ఆదరించింది అనంతపురం. ఎన్టీఆర్ ని గెలిపించి సీఎంను చేసింది అనంత గడ్డ. నందమూరి హరికష్ణను శాసనసభకు పంపించారు. బాలయ్యను కూడా రెండు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపిన గడ్డ ఈ అనంతపురం గడ్డ. అనంతపురం గడ్డకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉంటుంది. మీరు చూపించే ప్రేమాభిమానాలు మేము మర్చిపోం. కరువు జిల్లాలో కార్లు పండించేంలా చేసి 50 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుది అని తెలిపారు. 1.30లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ అందించాం. రూ.2 వేల కోట్లతో ఇన్ పుట్ సబ్సిడీ అందించాం. రోడ్లు, బ్రిడ్జిలు కూడా నిర్మించాం. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు చేపట్టాం. ప్రిజనరీ జగన్..విజనరీ చంద్రబాబుకు చాలా తేడా ఉంది. విజనరీ చంద్రబాబు కేవలం 650 ఎకరాలు భూ సేకరణ చేసి కియా మోటార్స్ తెచ్చి 50 వేల మందికి ఉద్యోగాలలు ఇచ్చారు. కానీ ఈ ప్రిజనరీ జగన్ తండ్రి అధాకారాన్ని అడ్డు పెట్టకుని



లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 8,844 ఎకరాలు కొట్టేశాడు. సైన్స్ సిటీ పేరుతో మరో 8 వేల ఎకరాలు కొట్టేశాడు. మొత్తం 17 వేల ఎకరాలు ఒక వ్యక్తి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల్ని అడుగుతున్నా...అక్కడ ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? టీడీపీ వచ్చాక ఆ భూములన్ని వెనక్కి తీసుకుని పరిశ్రమలు తెచ్చి స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. రాయదుర్గం కోటకు ఎంత పౌరుషం ఉంటుందో..ఇక్కడి ప్రజలకు కూడా అంతే పౌరుషం ఉంటుంది. రాయదుర్గం పట్టుచీరలు, జీన్స్ దేశం మొత్తమ్మీద ఫేమస్ అయ్యారాన్నారు.

2014 -19వరకు కాల్వ శ్రీనివాసులు నాయకత్వంలో కుప్పం కూడా తీసుకెళ్లని నిధులు 3,291 కోట్లు తెచ్చి అభివృద్ధి చేశారు. నా శాఖ నుండి ఎక్కువ శాతం నిధులు తీసుకొచ్చుకున్నారు. సీసీరోడ్లు, బీటీ రోడ్ల, అంగన్వాడీ భవనాలు నిర్మించాం. ఇండోర్ స్టేడియం నిర్మించాం. రూ.44 కోట్లుతో డ్రిప్ సౌకర్యం కల్పించాం. రూ.150 కోట్లు ఖర్చుతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టాం అని తెలిపారు. మీ శాసనసభ్యుడి గురించి జగనే తేల్చి చెప్పేశాడు. జగనే అవినీతి పరుడు అయితే...ఆయనకు పోటీ పడ్డాడు. పాపాల పెద్దిరెడ్డి జగన్ ను కలిసి మనకంటే ఎక్కువ దోచేస్తున్నాడని ఇక్కడి ఎమ్మెల్యేను బయటకు పంపారు. ఇప్పుడు ఆయన పోయి మరో యాక్టర్ వచ్చాడు... ఒక్కరూపాయి అయినా తీసుకొచ్చావా? ఒక్క హామీనైనా నిలబెట్టుకో అని జగన్ ను అడిగావా?

టైం, డేట్ ఫిక్స్ చేయండి..కాల్వ శ్రీనివాసులు వస్తారు... చర్చించేందుకు మేం సిద్ధం. టీడీపీ, జనసేన బలపరిచిన కాల్వ శ్రీనివాసులును సభకు పంపండి, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం. బీసీ బాలికల ఆశ్రమం, రాయదుర్గంలో జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు కడతాం. డ్రిప్ అవసరమైన మేరకు అందిస్తాం. బైరవాని తిప్పను పూర్తి చేస్తాం. ప్రతిగడపకు ఉచితంగా తాగునీటిని కుళాయి ద్వారా అందిస్తాం. ఇక్కడ అనేక మంది టైలర్స్, జీన్స్ కార్మికులు ఉన్నారు. వారి సమస్యలు చెప్పారు...వాటిని పరిష్కరించి ఆదుకుంటాం. టీడీపీ బలం కార్యకర్తలు. నాయకులు పార్టీ వీడినా నమ్మకున్న సిద్ధాంతం కోసం కార్యకర్తలు నిలబడ్డారు. వైసీపీ నాయకులకు బూమ్ బూమ్ ప్రసిడెంట్ మెడల్ కావాలి..మన కార్యకర్తలకు రా కదలిరా అంటే పరుగెత్తుకొస్తారు. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు లేరు. ఎన్టీఆర్ ఇచ్చిన 60 లక్షల మంది కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా. గత ఐదేళ్లలో మనపై అనేక కేసులు పెట్టారు..ఇబ్బంది పెట్టారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు ఎవరైనా జ్యుడిషియల్ విచారణ వేస్తాం...తప్పకుండా శిక్షిస్తాం. ఎన్టీఆర్ దేవుడు...చంద్రబాబు రాముడు...వైసీపీ రౌడీలకు ఈ లోకేష్ మూరు?డు. మన వాళ్లను ఇబ్బంది పెట్టిన వారి పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి. ఈ బుక్ పైనా సుప్రీం కోర్టుకు వెళ్లారు. రాయదుర్గంలోనే ఉన్నా...పరదాలు కట్టుకుని తిరగడం లేదు. 53 రోజులు చంద్రబాబును జైల్లో పెట్టారు. పులిలా చంద్రబాబు బయటకు వచ్చారు. చిల్లర కేసులకు మేం భయపడం. ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి నామినేటెడ్ పోస్టు ఇచ్చే బాధ్యతనాదన్నారు. మన లక్ష్యం బై బై వైసీపీ అని పిలుపునిచ్చారు.

## సీమఖ్యాతిని పెంచుతాం

### జిల్లాలోని రాయదుర్గం ఉరవకొండ కళ్యాణదుర్గం నియోజకవర్గం లోకేష్ శంఖారావం

రాయలసీమ ఖ్యాతిని అత్యంత వైభవంగా తీర్చిదిద్దేందుకు తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని కళ్యాణదుర్గం రాయదుర్గం ఉరవకొండ నియోజకవర్గం ఆయన శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు కియా కార్ల కంపెనీని తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసి వారి రక్తాన్ని పిలుస్తోందని తెలియజేశారు. రాష్ట్రాన్ని అక్రమ మద్యం, గంజాయి కేంద్రంగా మార్చి రాష్ట్రంలోని యువతను నాశనం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ విజయంతో గెలిపించాలని ప్రజలను కోరారు.



# ప్రజా క్షేత్రంలో ప్రజలతో మమేకం అవ్వండి

- ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయండి
- సమయం తక్కువగా ఉంది.. ప్రతి గ్రామంలో.. ప్రతి ఇంటికి వెళ్లాలి
- తెలుగుదేశం పార్టీలోకి వచ్చేవారిని ఆహ్వానించండి
- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికలు ఇక ఎంతో దూరం లేవు. నాయకులు, కార్యకర్తలు ఇకనుంచి ప్రజాక్షేత్రంలోనే పూర్తిస్థాయిలో ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట, కక్కలపల్లి కాలనీ పంచాయతీల పరిధిలో ఉన్న నాయకులతో సమావేశం అయ్యారు. అనంతపురం నగరంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, శ్రేణులకు కొన్ని సూచనలు చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ఇంకా మనం నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉండాలన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలతో పాటు, బీ.సీ డిక్లరేషన్, మహిళల కోసం కొత్తగా తీసుకొచ్చిన పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని గ్రామాలకు మనం వెళ్ళామని మరోసారి మన పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. సాంకేతికపరంగా కూడా ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో ఆ దిశగా నాయకులు ముందుకు వెళ్లాలన్నారు. మరోవైపు ఇప్పటికే ఎమ్మెల్యే సోదరుల వలన వైసీపీ నాయకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారందరూ వైసీపీలోకి రావాలనే ఆలోచనతో ఉన్నారని అన్నారు. అలాంటివారికి మనం ధైర్యం చెప్పి పార్టీలోకి తీసుకొని రావాలని సూచించారు పార్టీలోకి వచ్చిన ప్రతి నాయకునికి సముచిత స్థానం ఉంటుందని అలాగే పాత వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అన్న భరోసా ఇవ్వాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మన ప్రచార కార్యక్రమాలను మరింత వేగవంతం చేద్దామని సూచించారు. ఈ సమావేశంలో పాపంపేట, కక్కలపల్లి కాలనీ పంచాయతీల పరిధిలోని తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లతో పాటు కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జీలు మురళి, రఘు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రయాగ హెూమం లో పాల్గొన్న మెట్టు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామం సమీపంలో వెలిసిన శ్రీ మద్దానేశ్వర స్వామి రథోత్సవము 80 సంవత్సరం సందర్భంగా రుద్రయాగ హెూమం కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి గారు, ఆలయ కమిటీ అధ్యక్షుడు , కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పవనన్నకు అపూర్వ స్వాగతం

మొదటి పేజీ తరువాయి



ఆయనకు ఆయన అభిమానుల నేతృత్వంలో అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఆయన తన అభిమానులతో కలిసి జిల్లా సరిహద్దు ప్రాంతంలోని బాటసుంకలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి భారీ కాన్వాయ్ తో నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికలే తమ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీని అఖండ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.

### రాయదుర్గం అభివృద్ధిలో

# లోకేష్ సహకారం ఎనలేనిది



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సహకారం ఎనలేనిదని రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. రాయదుర్గం ప్రాంతానికి మన నాయకుడి కొడుకు వచ్చాడు అంటూ పెద్ద ఎత్తున ఆయనకు జేజేలు పలికారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటినుంచి మరో లెక్క అంటూ కార్యకర్తల్లో కొత్త ఊపును నింపారు. తనకు అధినేత పదేళ్ల క్రితం రాయదుర్గం ప్రాంతానికి వెళ్లి అభివృద్ధి చేయాలని సూచించారన్నారు. ఆయన సూచనల మేరకు రాయదుర్గం ప్రాంతంలో పోటీ చేసి విజయం సాధించి ప్రాంత అభివృద్ధికి తన వంత కృషి చేశానని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో పసుపు జెండాను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా వ్యవహరించి విజయ డంకాను మోగిద్దామని పిలుపునిచ్చారు. నారా లోకేష్ సహకారంతోనే రాయదుర్గం ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో సాగు తాగునీరు అందించేందుకు బీటీపీ ప్రాజెక్టు కు కృష్ణా జలాలతో నింపాలని భావించామన్నారు. మన ప్రభుత్వం రూ.965కోట్లు మంజూరుచేస్తే జగన్ వచ్చాక పట్టించుకోలేదు అని తెలిపారు. ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించుకోవాల్సి ఉంది. హెచ్ ఎల్సీ ని మరమ్మతులు చేయాలని తెలియజేశారు. శంఖారావంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయన్నారు. యువగళంతో రాష్ట్రవ్యాప్తంగా 226రోజులు, 3132 కి.మీ.లు నడిచి ప్రజలకు, పార్టీ కేడర్ కు భరోసా ఇచ్చారు యువనేత లోకేష్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుంచడానికి, తెలుగుదేశం పార్టీని మరో పాతికేళ్లు నడపడానికి యువనేత లోకేష్ సిద్దంగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో రాయదుర్గంలో గెలిచి చంద్రబాబు, లోకేష్ కు కానుకగా ఇస్తామన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం చేసిన ఘనత సీఎం జగన్ ది

**దళితుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి**

**దుద్దేకుంటలో 120మంది దళితులకు ఇళ్ల పట్టాల పంపిణీ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హులైన పేదల సొంతింటి కలను సీఎం జగన్మోహన్ రెడ్డి సాకారం చేసారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో జగనన్న కాలనీలో 120 మంది పేద దళితులకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు.దుద్దేకుంట గ్రామంలోని ఎస్సి కాలనీ లో గడప గడపకు నిర్వహించిన సమయంలో ఇళ్ల పట్టాల సమస్య తన దృష్టికి వచ్చిందని సత్వరమే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించామని వెల్లడించారు. దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలవడానికి టీడీపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. తమకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రత్నమ్మ, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, నాయకులు త్రిలోక్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు,మాజీ సర్పంచి ఎర్రిస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమంతరాయుడు, హనుమంత రాయుడు, వీరాంజినేయులు, ఎంపిడిఓ సుబ్బరాజు,ఈఓఆర్డీ మాధవరెడ్డి, సెక్రెటరీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జంబణ్ణ తాత రథోత్సవం

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో వెలసినటువంటి శ్రీ సద్గురు జంబణ్ణ తాత రథోత్సవం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ఈ రథోత్సవ కార్యక్రమాన్ని మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తారు.



ఇందులో భాగంగా రెండు రోజులపాటు ఆలయంలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు భాగంగా మొదటిరోజు అయినటువంటి శనివారం నాడు ఆలయ ప్రధానార్చకులు కె హెచ్ ఎం మల్లికార్జున స్వామి ఆలయ పెద్దల ఆధ్వర్యంలో ఆలయంలో హెూమం అలాగే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ఇతరత్రా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక సాయంకాలం ప్రత్యేకంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. శనివారం రాత్రి నుండి తెల్లవారే వరకు వివిధ ప్రదేశాల నుండి వచ్చిన భక్తుల చేత భజన కార్యక్రమం నిర్వహించారు. ఇక ఆదివారం నాడు రథోత్సవం సందర్భంగా తెల్లవారుజామునే ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. తిరిగి సాయంకాలం సద్గురు శ్రీజంబణ్ణ తాత రథాన్ని భక్తులు తెచ్చిన టువంటి భారీ గజమాలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాల నడుమ భారీ భక్తజన సందోహం నడుమ ఈ రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ ఎత్తున రథోత్సవ కార్యక్రమానికి తరలిరావడం జరుగుతుంది. రథోత్సవానికి వచ్చిన భక్తులకు అక్కడే ఆలయం వద్ద ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం జరిగినది.



## రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు గోవింద రెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆదివారం సాయంత్రం బొమ్మనహల్ మండలం గోవిందవాడ గ్రామంలో ఏణ్ణే రంగనాథ స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి. మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ. రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలతో రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,రంగనాథ స్వామి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీపీలు వైస్ ఎంపీపిలు, సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ భూములు ఆక్రమణ చేస్తే చర్యలు తప్పవు

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దేవాదాయ భూములు ఆక్రమణ చేస్తే చర్యలు తప్పవని దేవాదాయ శాఖ ఈవో రామాంజనేయులు పేర్కొన్నారు. గత రెండు రోజుల నుంచి టీవీ టవర్ వద్ద ఉన్న సర్వే నెంబర్ 214 లో దేవాదాయ భూమికి చెందిన ఎకర 50 సెంట్లు భూమిలో కొందరు వ్యక్తులు జెండాలు పాతి ఆక్రమణ చేయడానికి ప్రయత్ని స్తున్నరన్నారు. విషయం తెలిసిన ఈవో రామాంజనేయులు పోలీసుల సహాయంతో అక్కడికి చేరుకొని ఆక్రమణదారులను దేవాదాయ శాఖ సంబంధించిన భూమిలో పాతిన జెండాలను తీసివేయించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రెండు ఒకటి నాలుగు సర్వే నెంబర్లు ఉన్న 6 ఎకరాల 50 సెంట్లు భూమి లో 5 ఎకరాల భూమి గత పది సంవత్సరాలుగా ఆక్రమణ గురైన విషయం కోర్టులో కేసు నడుస్తోందని అన్నారు త్వరలో ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రెండు రోజుల క్రితం ఎకరం నర లో ఆక్రమునకు పాల్పడిన 5 మందిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికల పల్లి ఏఎస్ఐ జనార్దన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

### - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్ : నేటి సమ సమాజంలో కాలం తో పోటి పడుతూ యాదవు లందరూ కలిసి కట్టుగా వుంటూ అన్ని రంగాల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి తన మనోభావాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం విజయ వాడలో జరుగుతున్న అఖిల భారతీయ యాదవ మహాస భలో భాగంగా రాష్ట్ర యాద వుల ఆత్మీయ సమావేశంలో మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశంలో చిన్నారులు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని కితాబి చ్చారు. ముఖ్యంగ యాదవ కుటుంబ సభ్యులు ఏ రంగాల్లో వున్నప్పటికి తమ దైన శైలిలో మేదా సంపత్తి, స్వశక్తితో ఎదుగుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.



## లోకేష్ బాబుని కలిసిన సోమకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శంఖారావం క్యాంప్ సెట్ కార్యాలయం నందు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆది నారాయణ. అనంతరం ఈ సందర్భంగా ఆదివారం వారు మాటా డుతూ....జగన్ సర్కార్ అరాచకంపై ప్రజల కోసం,ప్రజల చేత, ప్రజాకంటకులపై పూరిస్తున్న యువగలం రథసారధి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 'శంఖారావం" ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉరవకొండలో ఏర్పాటు చేసిన శంఖారావం క్యాంప్ సెట్ దగ్గర మర్యాదపూ ర్వకంగా కలిసి అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని యువతను బలోపేతం చేస్తున్నామన్నారు. చంద్రన్న ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని లోకేష్ బాబుకి వివరించారు



## సంక్షేమ రథసారథి జగనన్న : కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదల అభివృద్ధికి, సంక్షేమానికి రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో నిర్వహించిన వైసీపీ గిరిజన జనగర్జ న కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాయలసీమలోనే అత్యధిక గిరిజన జనాభా కదిరి నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. ఆరు మండలాలలో గిరిజన సోదరులకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లోనూ తోడుగా ఉంటానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి అనేక నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేసి, వారికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. గిరిజన పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నా, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలను ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి వేయడం జరిగిందన్నారు. అలాగే తండాలను పంచాయతీలుగా మార్చడంతో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు



పరచడం జరిగిందని, మీకోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, కదిరి వజ్రభా స్కర్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### భక్త జనసందోహం నడుమ

## హేమావతి అగ్నిగుండ మహోత్సవం

### - సిద్దేశ్వరుని దర్శించుకున్న వేలాది భక్తులు

### - అగ్నిగుండంలో ధాన్యాలు వేసిన రైతాంగం



మడకశిర మేజర్ న్యూస్ : మానవకా రంలో కొలువు దీరిన సిద్ధన రూప సిద్దేశ్వరు డు హేమావతి సిద్దేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు. మూడవరోజు అగ్ని గుండం కార్యక్ర మం జరిగింది. ఇందు లో భాగంగా అగ్ని గుండానికి విచ్చేసిన భక్తజనసంద్రంతో శివనామస్మరణలతో పులకించిపోయింది .భక్తులు వేకవ జామ నుంచి స్వామి దర్శనానికి పోటెత్తారు. అగ్నిగుం డంలో సాంబ్రాణితో ధూపం వేసి మొక్కుబడులు తీర్చుకోవడమే కాకుండా రైతులు పండిన పంటల ధాన్యాలను సైతం అగ్నిగుండంలో వేసి మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. ఈ విధంగా వేయడం ద్వారా తమ పంటలు సమృద్ధిగా పండి ఇళ్లకు చేకూరుతా యన్న ఆశతో నమ్మకంతో కూడా దీన్ని అనాదిగా అగ్ని గుండ మహోత్సవం అలరిస్తూ వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా శివుడు లింగాకారంలో కొలువై ఉండడం సర్వసాధారణం .అయితే ఇక్కడ మానవకృతిలో సిద్ధన రూపంలో సిద్ధాద్రస్సనం వేసుకొని సిద్దేశ్వరుడు మానవాకృతిలో దర్శనం ఇవ్వడం భక్తులకు అత్యంత ప్రాధాన్యతను సంతరిం చుకుంది. ఈ నేపథ్యంలోనే దక్షిణ కాశీగా పేరుగాంచింది .ఏడవ శతాబ్దంలో నొళంబులు పరిపాలన కాలంలో చిత్ర శేఖరుడు సోమశేఖరుడు పరిపాలించిన చరిత్ర ఈ హేమావతికి ఉంది. ఎందుకంటే ఈ నేపథ్యంలోనే ఆనాటి నుంచి నేటి వరకు శ్రీ క్షేత్ర హేమావతిగా ప్రసిద్ధి చెందుతూ ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రల నుంచి అశేష భక్తజనుల ఆరాధ్య దైవంగా విరాజల్లుతూ ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా వారం రోజులు పాటు నిర్వహిస్తూ రావడం పరిపాటిగా మారింది. ఈ హేమావతి దేవాలయ ఆవరణంలోనే వెలసిన చేళు బారప్ప స్వామికి భక్తులు విష సర్పాలు,విష పురుగులు తమ ఇళ్లలోకి రాకుండా కాపాడాలంటూ స్వామి గర్భగుడి చుట్టూ అరటిపళ్ళతో అభిషేకించడం ఆనవాయితీ గా వస్తుంది. ఈ ఉత్సవంలో పరిపూర్ణానంద స్వామి,మాజీ ఎమ్మెల్యే ఈరన్న, , వైఎస్ఆర్సిపి ఎంపి అభ్యర్థిశాంతమ్మ,సమన్వయకర్త ఈరలక్కప్ప టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్, తదితర నేతలు పాల్గొన్నారు.



### వారసత్వ సంపదను కళ్లకు కట్టినట్టుగా తెలియజేసేలా

## పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటు

### - చరిత్ర, సంప్రదాయాలు, భావితరాలు వాడిన వస్తువుల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలి

### - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడలు పురావస్తు శాఖ మంత్రి ఆర్.కె.రోజా



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్**

వారసత్వ సంపదను కళ్లకు కట్టినట్టుగా తెలియజేసేలా పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడలు మరియు పురావస్తు శాఖ మంత్రి ఆర్.కె. రోజా పేర్కొన్నారు.ఆదివారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ లో అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పురావస్తు మరియు ప్రదర్శనశా లల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి ఆర్.కె.రోజా, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ డా.జి.వాణిమోహన్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు డా.వి.రజిత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారసత్వ సంపదను కళ్లకు కట్టినట్టుగా తెలియజేసేలా చక్కగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు రూ.7 కోట్లతో పురావస్తు ప్రదర్శనశాలను చక్కగా డిజైన్ చేసి ఏర్పాటు చేశామన్నారు. ఇందులో పురాతన శిలయుగం, మధ్య శిలయుగం, పూర్వ, చారిత్రక గ్యాలరీలు, రాతి, జైన శిల్పాలు, బూడిద ముద్దలు, ఇనుప పనిముట్లు, ఎర్రకో ట బొమ్మలు, ఇటుకలు, నాణేలు, పెయిం టింగ్స్, చైనావేర్ మరియు పింగాణి సామా ను, ఆయుధాలు లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగు భాషలో అన్ని వివరాలు కనిపెట్టి చక్కగా ప్రదర్శించడం బాగుందన్నారు. తాళపత్ర గ్రంధాలు ఎక్కడా అక్షరం చెక్కుచెదరకుండా చక్కగా భద్రపర చడం జరిగిందని, రాతితో పనిముట్లు వాడడం, బంగారు, వెండి నాణేలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల పిల్లలు మ్యూజియంకి వచ్చి మన వారసత్వ సంపదను తెలుసుకునేలా చర్యలు తీసుకోవా లన్నారు. 40 ఏళ్ల కింద కట్టిన కట్టడం శిథిలావస్థలో ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కలిసి పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను నిర్మించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల కాలం నుంచి ఎంతో చరిత్ర కలిగిన అనంతపురం నగరంలో అలనాటి చరిత్రను కళ్లకు కట్టినట్టుగా చూపిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఎంతో చక్కగా ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా పిల్లలకు, భావితరాలకు మనకున్న సంస్కృతి, చరిత్రను తెలియజేసే విధంగా ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటుచేసిన మంత్రికి ధన్యవాదాలు తెలిపా రు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నగరంలో పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. బావితరాలకు వారసత్వ సంపద, చరిత్ర తెలిసేలా మ్యూజియం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరపు పదో తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాతికేళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు ఒక్కచోట చేరారు. పాతికేళ్ల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ అపూర్వ సమ్మేలానికి సంతోషాన్ని పంచుకున్నారు. పూర్వ విద్యార్థులైన దేగల రవి, కాసిఫ్, గోపి, రాఘవేంద్ర, రాజశేఖర్, మల్లన్న, బండ జనార్ధన్, జై కృష్ణ, కొండన్న, అప్పి రెడ్డి గారి సురేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డిలు పాతికేళ్లనాటి తమ స్నేహితులను కలిశారు. ఈ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో 126 మంది విద్యార్థులు



ఒకే చోట చేరి 22 మంది అప్పటి ఉపాధ్యాయులను తో మాట, మంతి కలుపుకుంటూ వారిని ఘనంగా సత్కరించారు. ఆనాడు గురువులైన నాగప్రసన్న, పోలయ్య ,లక్ష్మీదేవి, శ్రీదేవి, మేరీ, సుధాకర్ గౌడ్, నారాయణ స్వామి, వెంగముని, వెంకటేశు, నాగేష్ ,శ్రీనివాసులు, చెన్నారెడ్డి,రంగయ్య, గిరి, కొండయ్య ,వెంకటస్వామి, అశ్వత్త నారాయణ, సబిరాక నుం, రామలింగయ్యలను పూర్వ విద్యార్థులు ఎంతో ఆప్యాయతతో పలకరించారు. అనంతరం పూర్వ విద్యార్థులత ఒక ట్రస్టుగా ఏర్పడ్డారు. ఈ ట్రస్టు తమ స్నేహితుల్లో ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే, వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా తాము చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 126మంది పూర్వ విద్యార్థులు, 26 మంది ఆనాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడంలో సంతృప్తి ఉంది

**- రోటరీ క్లబ్బు అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, ట్రెజరర్ వై.సుదర్శన్ గుప్తా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని రోటరీ క్లబ్ అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షుడు కే. నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ బి. రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మా రోటరీ క్లబ్ తరపున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్తో పాటు ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఏ ఒక్కరూ కూడా ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు కంటి ఆపరేషన్లు కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్- శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహించామని వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు ఎం. నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్ళు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజనేయులు యశోద, అశోక్ కుమార్, మనవరాలు మోక్షజ్ఞ వ్యవహరించడం జరిగిందని తెలుపుతూ దాతలను, కంటి డాక్టర్ ఆర్య పాండే లను రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ శిబిరానికి ఆర్థికంగా సహకరించిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో 167 మంది కంటి పరీక్షల కొరకు రోగులు హాజరుకాగా అందులో 112 మంది ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారిని ఉచితంగా బెంగళూరుకు తీసుకొని వెళ్లి, ఉచిత ఆపరేషన్ తో పాటు ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనాల శివయ్య,మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, పెరుమాలదాస్, మనోహర్ గుప్తా, సత్రశాల ప్రసన్న కుమార్, సోలి గాల్ల వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ కనపరిచిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ

**- కరాటే మాస్టర్ ఇనాయత్ భాష**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ గర్ల్స్ బాలికల ఉన్నత పాఠశాలలో మల్టీ స్టార్ ఆల్ ఇండియా బ్రోకర్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగింది. ఈ కరాటేలో ప్రతిభ ఘనపరిచిన 35మంది విద్యార్థులకు వారి వారి కేటగిరీలో సర్టిఫికెట్లను, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఇనాయత్ భాషా మాట్లాడుతూ నేటి సమాజానికి కరాటే ఎంతో అవసరమని, ముఖ్యంగా బాలికలకు ప్రాణ రక్షణకు, ఆపద సమయాల్లో కరాటే రక్షణ ఇస్తుందని తెలిపారు. కరాటే నేర్చుకోవడం వలన విద్యార్థులలో శారీరక దృఢత్వము, మానసిక ఉల్లాసము అధికంగా కలిగిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఆత్మరక్షణ, ఆత్మ ధైర్యమును కూడా పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ప్రతి విద్యార్థి కరాటేలో చక్కగా నేర్చుకొని మంచి నైపుణ్యము గల విద్యార్థులుగా ఎదగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల ఎనిమిదో తారీకు నుండి 15వ తారీకు వరకు అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సభలు, సమావేశాలు, ర్యాలీలు జరపాలని ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి 60 అడుగుల రోడ్డు, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ రోడ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీగా మహిళల మీద జరుగుతున్న హింసకు, అత్యాచారాలకు, వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ గాంధీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది అక్కడ అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం గురించి పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మణి, గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి ఆశాబీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మనువాద కార్పొరేట్ విధానాలను అవలంబించడం వలన మహిళల మీద హింస, అత్యాచారాలు ఎక్కువ అయ్యాయి మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలందరూ సమాన హక్కుల కోసం పోరాడాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం( పిఓడబ్ల్యూ )పట్టణ కార్యదర్శి మాబూనీ, కమిటీ సభ్యులు స్వర్ణ ఐఎఫ్టియు గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి చిన్నా, జిలాన్, రామాంజనేయులు, భాష, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త తల్లి మృతి

**-నివాళులర్పించిన టిడిపి, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రం శివానగర్‌కు చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త తలా రి నం సింహులు తల్లి లక్ష్మమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న పెనుకొండ నియోజ కవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తలారి నరసింహులు ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని అంత్యక్రియలు కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రొద్దం మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం శ్యాపురం, కంబాలపల్లి, బీదానపల్లి గ్రామాల్లో పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు మద్దతుగా రొద్దం మండలం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రామిరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ మంజు, ఐ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పవన్, అరుణ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను అఖండ మెజార్టీతో గెలిపించి మళ్ళీ నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుకండి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు గోరంట్ల పట్టణంలోని ఎసపివిఎం డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం తెలిపారు. రక్తదానం చేయడం వల్ల రక్త కణాల ఉత్పత్తి జరుగుతుంది. అందువల్ల సంవత్సరంలో ఒక్కసారైనా రక్తదానం చేయడం మంచిది. కావున పట్టణ ప్రజలు, గోరంట్ల పరిసర గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని రక్తదానం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ పెద్దరాసు భక్తవత్సలం తెలియజేశారు.

## అదుపు తప్పిన మినీ బస్...డ్రైవర్ మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోతుకుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి నందు ఆదివారం తెల్లవారుజామున ఓ మినీ బస్ అదుపుతప్పి, డ్రైవర్ శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలకు వెళితే బత్తలపల్లి మండల చెందిన టీచర్స్ కాలనీలో ఉండు శివకుమార్ (36) కనగానపల్లి గ్రామానికి చెందిన తన తోటి శివ భక్తులతో పాటు తన మినీ బస్సులో తనే డ్రైవింగ్ చేసుకుంటూ శ్రీశైలంకు వెళ్లి తిరిగి తన తోటి శివ మాల ధారణ వ్యక్తులను కనగానపల్లి గ్రామంలో వదిలి ధర్మారం వైపు వస్తుండగా అనుకోకుండా మినీ బస్ అదుపు తప్పడంతో, బస్సు పల్టీలు కొట్టిందని తెలిపారు. డ్రైవర్ శివకుమార్ తీవ్ర గాయాలు కావడంతో, అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడు శివకుమార్‌కు భార్య చంద్రకళతో పాటు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బత్తలపల్లి ప్రజలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నాగమణి మాట్లాడుతూ మహిళలు వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు స్త్రీలు ముందుకు సాగుతున్నారని అనేక రంగాలలో విశేష కృషి చేస్తున్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ ప్రక్రియ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారే తప్ప న్యాయం చేయాలని ఆలోచన ఇప్పటివరకు ఏ పార్టీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్యవతి, సుజాత, నాగమణి, మండల కార్యదర్శి భీమన్న, మల్లి, అన్ని రంగాల మహిళలు పాల్గొన్నారు.

## గంగమ్మ అమ్మవారి ఆలయానికి బీరువా విరాళం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని జంబులవారిపల్లికి చెందిన యస్.శివమ్మ నరసింహారెడ్డిల కుమా రుడు ఆనందరెడ్డి అను భక్తుడు కుసుమ వారిపల్లి వడ్డేవాని కుంట శ్రీగంగమ్మ దేవత గుడికి బీరువాను అందించారు. ఈ సందర్భంగా భక్తుడు మాట్లాడుతూ గతంలో తాను ఆలయానికి బీరువా అందజేస్తానని మొక్కుకో వడం జరిగిందని, అందువలన ఆలయా నికి బీరువాను బహుక రించినట్లు పేర్కొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

అమడుగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండువారి పల్లి సమీ పంలోని కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ ఉద్యో గుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు పాల్గొన్నారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అసమాన తులను రూపుమాపే అతి ముఖ్యమైన సాధనలో విద్యాసాధనలలో విద్యప్రధాన మైనది.అలాంటి విద్యలోనే అసమా నతలు పెరిగిపోయిన తరుణంలో సర్వ జననం చేయడానికి పూలే దంపతులు చేసిన కృషి త్యాగం అజారామారం. నాడు అగ్ర వర్ణాలకే ఉండగా కొనుక్కో గల వారికే విద్య దొరుకుతుంది. సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లా లని ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచిం చారు. సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రకాష్, గురుస్వామి, సి.వెంకటేష్, విద్యా ర్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ వాసులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ మమేకం

### – ఉదయమే టి. స్టాల్స్, హోటళ్లు, బస్టాండ్ ప్రాంతాలలో పర్యటన

కదిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పట్టణంలో అనేక ప్రాంతాలలో పర్యటిస్తున్నా రు. ఆదివారం ఉదయమే పట్టణంలోని పట్టణంలోని ప్రధాన కూడళ్లలోని టి.స్టాల్స్, హోటళ్లు, కిరాణ షాపులు, బస్టాండ్‌లలో పర్యటించి, అక్కడ పట్టణ వాసులతో మమేకమై వాటి మాటలు కలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం పట్ల వివరిస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రికి బాసటగా నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికలలో తనను కదిరి ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకంతో ఓటు వేయాలని, రెండోసారి అధికారం చేపడితే మరింత సంక్షేమాన్ని కొనసాగిస్తారని, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పట్టణ వాసులను ఎమ్మెల్యే అభ్యర్థి విన్నవించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మురళి, ఓంప్రకాశ్, నాగార్జున నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కాంక్షిస్తూ ప్రచార రథం ప్రారంభం

మడకశిర మేజర్ న్యూస్ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తు ఆపార్టీ శ్రేణులు ప్రచార రథాన్ని ఆదివారం నీలకంఠేశ్వర సామూహిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో విజయాన్ని పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గడపగడపకు సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరా రెడ్డి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 14వ తేదీన మడకశిర పట్టణంలో ఆదిరెడ్డి పాళ్యం లో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన అనంతరం వైఎస్ఆర్ సర్కిల్ నందు భారీ బహిరంగ సమావేశ పరిచి ఎన్నికల ప్రచార షెడ్యుల్ను విడుదల చేయన్నారని తెలిపారు.



## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లాపల్లి కొత్త రోడ్డు సమీపంలో ఆదివారం ఆటో బోల్తా పడినట్లు మల్లాపల్లి గ్రామస్తులు తెలిపారు. మిట్టపల్లి గ్రామానికి చెందిన కొందరు ఆటోలో ఒడిసి కి వస్తున్న తరుణంలో వారు ప్రయాణిస్తున్న ఆటో కొత్త రోడ్డు దగ్గర ప్రమాదవశాత్తు తిరగ బడింది. ఈ ప్రమాదంలో మిట్టపల్లి కి చెందిన భార్గవ్ కు గాయాలు కాగా మరో అబ్బాయికి గాయాలయ్యాయి. వెంటనే గమనించిన అక్కడున్న వారు ఆటో బోల్తా ప్రమాదంలో గాయాలైన వారిని ప్రైవేట్ వాహనంలో ఒడిసి ప్రభుత్వ పత్రికి తరలించారు.

## ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌ది

### – మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం.. వైసీపీ నాయకులు పరికి సాధిక్

**కదిరి, మేజర్‌న్యూస్ :** గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటిం చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ది అని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని, కదిరి ఎమ్మెల్యే బి.ఎస్. మక్బూల్ అహ్మద్‌ను గెలిపిం చుకొందామని కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త, వైసీపీ నాయకులు పరికి సాధిక్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికల కార్యాచరణ గురించి సమావేశంలో విద్యార్థి సంఘ నాయకులకు వివరించా రు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన లాంటి పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా నాడు×నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపుకు రేఖలు మార్చారని, అలాగే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి, కార్పొరేట్ దీటుగా విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. రానున్న రోజులలో తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మళ్లీ జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, షాను, నాసిర్, విద్యార్థి సంఘ నాయకులు పవన్, రాఘవేంద్ర, రాజశేఖర్, అమీరుద్దీన్, ఆసిఫ్, నిఖిల్‌కుమార్‌రెడ్డి, పవన్, సయ్యద్, అబ్దుల్లా, మనోజ్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తుగా రైతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మడకశిర మేజర్ న్యూస్ :** రైలు రోకో కార్యాక్రమానికి సంఘీభావంగా మడకశిర ప్రాంత అన్నదాతలు వెళ్తున్నారన్న సమాచా రంతో మడకశిర పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలిం చారు. ఇదిలావుండగా ఢిల్లీలో పంజాబ్ , హర్యానా రాష్ట్రానికి చెందిన రైతులు గత కొంతకాలంగా తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టబద్ధత కల్పించడంతో పాటు రైతన్నలకు ఫెన్సన్ సౌకర్యంతో పాటు దీర్ఘకాలి కంగా రైతులు ఎదుర్కొంటూ వస్తున్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మర్దూర్ మోర్చా అక్కడి రైతులు సంఘాలు రైలు రోకోకు పిలుపునివ్వడం విధితమే. ఈ నేపత్యంలో ఉద్యమ కార్యచరణలో భాగంగా మార్చి 10వ తేదీ రైల్ రోకో పిలుపు ఇవ్వడం తెలిసిందే. ఇదిలా వుండగా భారత రైల్వే ఇంటిలిజెన్సీ విభాగం అధికారులు ఈ విషయమై మడకశిర ప్రాంత రైతులకు హెచ్చరిస్తూ స్థానిక పోలీస్ అధికారులకు ముందస్తుగా పెనుకొండ, హిందూపురం రైల్వే స్టేషన్లో రైలు రోకో కార్యక్రమం చేపడతారన్న ముందుస్తు గా సమాచారన్ని ఊతమిచ్చారు. ఇందులో భాగంగా మడకశిర పోలీసులు రైతులకు తొలుత నోటీసులు అందించి ఆదివారం ఉదయం రైతులు ఆనంద రంగారెడ్డి, సోమకుమార్, వేమారెడ్డి ,రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి లను ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారు.



## ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న కందికుంట యశోదాదేవి

### – హారతులు పట్టి స్వాగతం పలికిన మహిళలు

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించాలని కందికుంట యశోదాదేవి ఇంటింటా ముమ్మ రంగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దూసుకుపోతున్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 35 వార్డు పరిధిలో ఇంటింటా ప్రచారాన్ని కందికుంట యశోదాదేవి కొనసాగించారు.యర్రగుంటపల్లిలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న యశోదాదేవికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు వివరిస్తూ.. వచ్చే ఎన్నికలలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రభవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని, అలాగే కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా కందికుంట గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి కుటుంబంలోని ప్రతి ఓటు సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు పరిధిలోని తెదేపా నాయకులు, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, కార్యకర్తఉలు, పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రథోత్సవం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా గాంధీ కట్ట దగ్గర ఉన్న స్వామి రథనికి తాసిల్దార్ రామాంజనేయులు, ఆలయ చైర్మన్ ఆంజనేయులు, సీఐ మురళీకృష్ణ టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలతో రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవం గాంధీ కట్ట నుంచి మెయిన్ బజార్ మీదుగా హనుమాన్ సర్కిల్ వరకు నిర్వహించారు.ఈ రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ రథోత్సవంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ గంగయ్య ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## దుకాణంలో భారీ చోరీ..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని పి.వి.రత్నమయ్య శెట్టి దుకాణంలో శనివారం రాత్రి చోరీ జరిగిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. దుకాణము, ఇండ్లు ఒకటేగా ఉండడంతో యజమాని పనిమీద ఇంటికి తాళాలు వేసి బెంగళూరుకు వెళ్లారు. శనివారం రాత్రి చోరీ పై బంధువులు విష యం తెలపగా ఆది వారం మండల కేంద్రానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. యజమాని మేరకు ఎస్సై, క్లూస్ టీం చోరీ ప్రదేశాన్ని పరిశీలించి, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధరణి బాబు తెలిపా రు. బాధితుడు ఫిర్యా దులో వెండి, బంగారు వస్తువులు, నగదు, దుకాణంలో సిగరెట్ బాక్సులు చోరీకి గురైనట్లు తెలిపారు.



# జగన్మోహన్‌రెడ్డిని సాగనంపితేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమేతమ లక్ష్యం
- జగన్ మాయలో పడి నిరుద్యోగులు మోసపోయారు
- ప్రైవేటు టీచర్స్ యూనియన్ సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** గత ఎన్నికల సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో వ్యవస్థలను నాశనం చేయడంతో పాటు నిరుద్యోగులను నిండా ముంచేశారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని వాల్మీకి విద్యా సంస్థల ఆడిటోరియంలో వాల్మీకి విద్యాసంస్థల అధినేత, టిడిపినాయకులు పవన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ప్రైవేటు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌తో పాటు వాల్మీకి విద్యా సంస్థల డైరక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్, జనసేన నాయకులు మంచు శివశంకర్‌లు హాజరయ్యారు. కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డిని సాగనంపితేనే రాష్ట్రానికి, ప్రజలకు మంచి భవిష్యత్తు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ధనార్జనే ధ్యేయంగా పాలనను జగన్ సాగిస్తున్నారని విమర్శించారు. వారంలో సీపీఎస్‌ను రద్దు చేస్తామని దరిద్ర్యపు ప్రగల్భాలు పలికిన వ్యక్తి ఈ



ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విచ్చల విడగా గంజాయి సరఫరా చేస్తూ, యువతను మత్తులో దింపు తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఏవర్గం సంతోషంగా లేరన్నారు. ఈ ముఖ్యమంత్రికి పాలన పట్ల కనీస అవగాహన లేదని, రానున్న ఎన్నికలలో డబ్బులు ఖర్చు చేసి మళ్లీ గెలవాలని చూస్తున్నారన్నారు. మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు అని, నాయకత్వ లక్షణాలు కలిగిన ఏకైక నేత చంద్రబాబు అన్నారు.రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా.. ప్రైవేటు సెక్టార్ మళ్లీ పుంజుకోవాలన్నా మద్దతు పలికి, ఓటు వేయా లని కోరారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రైవేటు సెక్టార్‌కు చేయూత నిస్తామని, తెలిపారు. అలాగే కదిరి నియోజకవర్గంలోని ప్రైవేటు సెక్టార్ పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మరోసారి ఎన్నికలలో తప్పులు చేయవద్దని, తెదేపా ఓటు వేసే మార్పు సాధ్యమని పేర్కొన్నారు. తాను కదిరిలోఉంటూ మీ కష్టంలో స్పందిం చడానికి సిద్దంగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ప్రైవేటు టీచర్స్ పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయంలో కన్నుల పండువగా చండీ హెూమం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా వీరభద్రాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ నేతృత్వంలో చండీ హెూమం భక్తజన సందోహం మధ్యన కన్నుల పండుగగా సాగింది. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహాశర్మ, శ్రీనివాస్ కుమార్ ల ఆధ్వర్యంలో స్వామివార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివార్లను అందంగా అలంకరించారు. అనంతరం జరిగిన సింహ వాహనోత్సవం పై శివపార్వతులను గ్రామంలో ఊరేగించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో చండీ హెూమం ప్రారంభించారు. ఈ హెూమ కార్యక్రమంలో పామిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూష్మాండబలి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కూష్మాండబలిని ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ దుర్గాదేవి వీరభద్ర స్వాము లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బలిదానాన్ని ఊరేగింపుగా వీరభద్రాలయ ప్రదక్షిణ చేసి యాగశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆగామికులు సునీల్ శర్మ హెూమ ద్రవ్యాలను హెూమ గుండానికి సమర్పించారు.ఈ సందర్భంగా మహా పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో హుష్మండ బలిని ,హెూమ సామగ్రిని తీసుకుని దుర్గామాత కు హారతి ఇచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించి పూర్ణాహుతి హెూమం గావించారు.ఆ తర్వాత అక్కడికి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో హెూమం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు సహకరించిన



యాగకర్త లు పామిశెట్టి శేఖర్,లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ,బోర్ల అంజినరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి , లేపాక్షి మండలం పాత్రికేయులను, విద్యుత్ శాఖ ,వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆలయ పర్యాటక శాఖ, దేవాదాయశాఖ, పురావస్తు శాఖ సిబ్బందికి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి,దుర్గా నాని ,ఫోటోగ్రాఫర్లకు ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఆగమికులు సునీల్ శర్మ నేతృత్వంలో వేద పండితుల మంత్రోచ్చారణ తో శాలువ వేసి ఘనంగా సత్కరించి ప్రసాదమును అందించడం జరిగింది.రాత్రి శివపార్వతులను అందంగా అలంకరించిన పూల పల్లకిలో పురవీధుల గుండా అనేక భక్తజన సందోహం మధ్యన ఊరేగించారు.ఈ సందర్భంగా కీలుగుఱ్ఱల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

# సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి బాబు ష్యూరిటీ : జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి బాబు ష్యూరిటీ అంటూ జేసీ అస్మిత్ రెడ్డి 30వ లో ఆదివారం పర్యటించారు.ఇందులో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసి 30వ వార్డులో పర్యటించారు. టిడిపి మేనిఫెస్టోని అంశాలను ప్రజలకు వివరించడమే భవిష్యత్తుకు గ్యారెంటీ ముఖ్య ఉద్దేశ్యంగా వార్డులో పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం "లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్నా వారందరికీ ప్రతీ యేటా రూ. 15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుతుందని మహిళకు వివరించారు. ఆదే విధంగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ. 20 వేలు ఆర్థిక సహాయం,



యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి మంచి నీరు పథకం ద్వారా ప్రతీ ఇంటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్న తోనే సాధ్యం అని రాష్ట్రంలో నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎలక్షన్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి కార్యకర్తలు, జెసి అభిమానులు, టిడిపి కార్యకర్తలు, జనసేన

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించండి

- సత్ప్రవర్తనతో జీవించేలా సూచించండి
- చట్టం గట్టిగా పనిచేస్తుందని హెచ్చరించండి
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రౌడీషీటర్లను పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీయాలన్నారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించాలన్నారు. డబ్బు కోసం హత్యలకు పాల్పడితే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చెప్పాలన్నారు. రౌడీషీటర్లు బుద్ధిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రతీ రౌడీషీటర్ కదలికలపై లోతుగా నిఘా వేయాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తోక జాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేంక్షించవద్దని పేర్కొనాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు ఆగడాలు/దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం పంపాలన్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



# అన్నీ ఆలోచన చేసే జయరాంకు టికెట్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను అన్ని రకాల ఆలోచన చేసే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు. ఆహ్వానించినప్పటి నుంచి గుంతకల్లు నియోజకవర్గం లో కొంతమంది జితేంద్ర గౌడ్ వర్గం కొంతమంది మనుషులు వారి పెత్తనాలు సాగవని ఇష్టానుసారంగా మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని పామిడి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్ర ఆచారి సుధాకర్ రెడ్డి ఓబులేష్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గం ఎక్కువ ఉన్నందున గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయించారని వారు వర్గీయులు చెబుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొంతమంది పామిడి పట్టణంలో ఉన్నగ్రామ పెద్దలు గుమ్మనూరు జయరాం కి టికెట్ కేటాయిస్తే వారి ఆటలు సాగవని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఎందుకంటే మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మంచివాడే కానీ పామిడి పట్టణంలో కొంతమందిని క్యాడర్ లేకుండా వ్యక్తులు నమ్మి మోసపోయారు. కేవలం వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పార్టీలోకి వచ్చి పచ్చని పార్టీలో చిచ్చు పెడుతూ పార్టీ పరువు బజారుకీడ్చారు. ఇంత జరుగుతున్నా మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాత్రం పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలు, ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా ఉండటంపై పలు అనుమానాలకు తావిస్తోంది. తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్నటువంటి పామిడి పట్టణంలో ఈ మధ్యకాలంలో ఒక నాయకుడు పార్టీ పేరు చెప్పుకొని వారి వ్యాపారాలు చేసుకుంటున్నారు. గుమ్మనూరు జయరాంకి టికెట్ కేటాయిస్తే ఇలాంటి వారి ఆటలు సాగవని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఏది ఏమైనా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలోకి ఆహ్వానించిన వ్యక్తినే వీరి విమర్శిస్తున్నారు అంతే కాదు సుమ గత నాలుగు సంవత్సరాలు నుండి పామిడి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పట్టించుకోకుండా వారి అవసరం కోసం గత మూడు రోజులు కుందట గుత్తిలో నారా భువనేశ్వరి కార్యక్రమం ఉంటే ఆ కార్యక్రమానికి రావాలని చెప్పి అక్కడికి వెళ్లిన తర్వాత ర్యాలీలో పాల్గొనాలని చెప్పడం వారికి మంచిదా చేసుకుంటూ జితేంద్ర గౌడ్ ను పరువు తీస్తున్నారు ఇప్పటికైనా అధిష్టానం ఎవరికి కేటాయించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారికే ఓటు వేస్తారు. వ్యక్తిగతను విమర్శలు చేసుకోకుండా పార్టీ పరుగు తీయకండి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది

**- రాష్ట్ర భవిష్యత్తు కోసం మనందరం కష్టపడాలి**

**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి నేతలు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికలలో వైసీపీని నామరూపాలు లేకుండా తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 18 వ వార్డులో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు అవార్డు టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సైకో జగన్ తీరుని ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎన్ని విధాల లబ్ధి పొందుతారు వివరంగా తెలియజేస్తూ షూరిటీ పత్రాన్ని కూడా ఇంటింటికి అందజేశారు. రాష్ట్రాన్ని కాపాడు కోవడం కోసం టిడిపి బిజెపి జనసేన ఉమ్మడిగా ఒక్కటై వైయస్ జగన్ గద్దె నింపడానికి ఏకం కావడం శుభ పరిణామమాన్నారు. ఈ సందర్భంగా కమతం కాటమయ్య మాట్లాడుతూ సైకో జగన్ ఒక్క అవకాశం ఇవ్వండి అని వేడుకోవడంతో ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు. జగన్ మాత్రం నమ్మిన జనాలను నిండా ముంచేసి తను మాత్రంలక్ష కోట్లకు పైగా దోచుకొని దాచేసుకున్నారన్నారు. ఈయన నిరంకుశ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురికావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ ఏర్పడినప్పటి నుంచి ప్రతిపక్షాలపై దాడులు పేద ప్రజలపై పడి దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును కూడా దోచుకోవడం అ వర్గాలు తీవ్ర వ్యతిరేకత భావన ఏర్పడిందన్నారు. జగన్ హయాంలో అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోవడం ధరల స్థిరీకరణ ఏర్పరచకపోవడం వల్ల నిత్యవసర సరుకులు భారీగా పెరిగిపోయి సామాన్యునికి పెను భారంగా మారిందన్నారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోవడం వల్ల ప్రతి ఇంట నిరుద్యోగుల సంఖ్య పెరిగి రాష్ట్రం చిన్న భిన్నంగా తయారవుతోందన్నారు. కరెంట్ బిల్లు చూస్తే ప్రతినెల ప్రతి ఇంట సాక్ కొట్టేలా ఉందన్నారు. మా మరో మారు జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం కాక తప్పదు అన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించే చంద్రబాబు లాంటి నాయకత్వం ఎంతో అవసరం ఉంటుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలంటే చంద్రబాబు ఒక్కనితోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశీ సుధాకర్, 25వ వార్డు ఇన్చార్జి భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, బిబి, హిందూపురం మహిళా విభాగపు కార్యదర్శి కత్తుల సునీత, 18 వ వార్డు బూత్ ఇన్చార్జిలు పూజారి నిర్మల, కవల నాగరాజు, ఎస్. సూర్యనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాసులు, బి .నాగరాజు, జయచంద్ర, గుండా సూర్యనారాయణ, పూజారి నాగరాజు, నీలకంఠ, షమీం, కరిష్మా పాల్గొన్నారు.

# కల్తీ మద్యం, గంజాయి, సెలయేరై పారుతోంది

**- నారా లోకేష్, తల్లిని, చెల్లిని, చూడని వ్యక్తి వైయస్ జగన్**

**- నారా లోకేష్**





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కల్తీ మద్యం, గంజాయి సెలయేర్లై పారుతుందని ఆదివారం రాయదుర్గం రాయల్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన శంఖారావం సభలో నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాయదుర్గం తెలుగుదేశం ఇన్చార్జి కాల్వ శ్రీనివాసులు, జనసేన ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, పార్టీల అజయ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత తల్లిని చెల్లిని చూడని వ్యక్తి అని, తన తండ్రి సొంత తమ్ముని పొట్టనా పెట్టుకున్న చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రజల పై టాక్స్ భారంతో ప్రజల రక్తం తాగుతున్నాడని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి ఎస్సీ ఎస్టీ బీసీలపై తీవ్రంగా దాడులు జరుగుతున్నాయని నారా లోకేష్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి కల్తీ మద్యం తయారీతో రాష్ట్ర ప్రజలు అనారోగ్యానికి గురై మరణిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి కల్తీ మద్యాన్ని ల్యాబ్ పంపించి పరిశీలించగా, రైతులు పొలాల్లో కొట్టే మందు కన్నా విష పూర్విత మద్యాన్ని ల్యాబ్ వాళ్ళు నిర్ధారించినట్లు నారా లోకేష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిజెపి ప్రభుత్వాలు కలిసి ప్రజల సుభిక్షం కోసం పొత్తు పెట్టుకున్నట్లు నారా లోకేష్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 3000భృతి అందించడంతోపాటు, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. చదువుకునే పిల్లలకు ఇంట్లో ఒకరు ఉన్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఒక్కొక్కరికి 15,000 అందిస్తామన్నారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీని, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుని, ఆదరించిన ఏకైక జిల్లా అనంతపురం జిల్లా అన్నారు. జిల్లా పర్యటన మా సొంత స్వగ్రామంలో ఉన్నట్లు ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రజలకు అందేలా చూస్తామన్నారు. అనంతపురం జిల్లాకు కియా సంస్థను తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ప్రజల సంక్షేమం శ్రమించి ప్రజా శ్రేయస్సుకు పాటుపడతామని నారా లోకేష్ అన్నారు. రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులను అధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని దుర్గం ప్రజలకు నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, జనసేన ఇన్చార్జ మంజునాథ్ గౌడ్, పాటిల్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైహిసాసురుడు రాక్షసుడు కన్నా డేంజర్ అని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మైహిసాసురుడు అంతం చేయాలంటే దేవతలు ఒకటే అంతం చేసినట్టు, కూటమి కూడా దేవాను దేవతలు కలిసికట్టుగా, కూటమి కలిసి త్వరలో ప్రజలు తీర్పుతో ఈ రాక్షస పాలన అంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాయల్ కాలేజీల్లో నారా లోకేష్ బహిరంగ సభకు వేలాదిమంది యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా అరాచక పాలనకు అంతం పలకాలి

**-ఉరవకొండ శంఖారావం సభలో నారా లోకేష్**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇసుక, మద్యం మాఫియా, భూ కబ్జాలతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అరాచక ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపేందుకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఉరవకొండలో ఆదివారం ఏర్పాటు చేసిన శంఖారావం సభలో నారా లోకేష్ ప్రసంగించారు. మరో రెండు నెలల్లో తెదేపా,భాజపా, జనసేన కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే భాజపా, జనసేన పార్టీలతో కలిసి తెదేపా ఎన్నికలకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వైకాపా అరాచక పాలనను ఎండగట్టి, తెదేపా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. తెదేపా, భాజపా, జనసేన అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.1500 ల చొప్పున ఆడబిడ్డ నిధి కింద అందజేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15,000ల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని, పిల్లలు ఎంతమంది ఉన్నా ఆర్థిక సాయం అంతమందికి వర్తిస్తుందని గుర్తు చేశారు. ఆడబిడ్డకు పెళ్లి కానుక కింద ఒక లక్ష సాయాన్ని అమలు చేయను న్నట్లు చెప్పారు. పంటల సాగుకు ఏడాదికి రూ 20 వేల ఆర్థిక చేయూత అందించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ విషం కంటే ప్రమాదకరమైన జె బ్రాండ్ మద్యాన్ని ప్రజల చేత తాగించి, వారి రక్తాన్ని పీల్చుకుంటున్నట్లు విమర్శించారు. ప్రజలపై అన్ని రకాల పన్నులను రుద్ది వారి జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 890 కోట్ల మెగా డ్రిప్పు ఇరిగేషన్ తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కి దక్కుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఉరవకొండలో చేనేతలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారికి మెరుగైన ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కార్యకర్తలను ఆదుకునేందుకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హంద్రీనీవా ఫేస్ 2 పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదు ఏళ్ళు గడిచిన గంప మట్టి కూడా తీయలేదని విమర్శించారు. మూడువేల మందికి నిరుపేదలకు నివాస స్థలాలు, 18 వేల ఇల్లు మంజూరుకు ఎమ్మెల్యే కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. కరువు జిల్లా అనంతపురంలో కార్లు నడిపించిన చరిత్ర తెదేపాది అని, రూ.2వేలకోట్ల ఇన్పుట్ సబ్సిడీ అందించి రైతులను ఆదుకున్నది చంద్రబాబు ప్రభుత్వమే అని గుర్తు చేశారు. 1994 ఏడాది ఎన్నికల్లో తెదేపా ఉరవకొండలో గెలిచి రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిందని, అదే చరిత్ర ను 2024 ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి ఉరవకొండ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, నాటి చరిత్రను తిరిగి రాస్తామని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. అంతకుమునకు, స్థానిక శాసనసభ్యులు పయ్యావుల కేశవ్, జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ గౌతమ్ కుమార్ రాష్ట్రంలో వైకాపాలన సాగిస్తున్న అరాచక, విధ్వంసక చర్యలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలోకి చేర్చాల్సిందే..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాల్సిందేనని రజక సంఘాల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ దేవేంద్రప్ప, కో-కన్వీనర్ న్యాయవాది పెండెకంటి హనుమన్న ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ అతిథిగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంద్రప్ప, హనుమన్న మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది రజకులు ఉన్నప్పటికీ రాజకీయంగా ఏ పార్టీ అవకాశం కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి నియోజకవర్గంలో తమ కులస్తులు 15 వేల నుంచి 25 వేల వరకు ఉన్నామని, తమ కులానికి గెలుపోటములు నిర్ణయించగల సత్తా ఉందని గుర్తు చేశారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రం రజకులను ఓటు బ్యాంకుగా వినియోగించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీలంటే కేవలం ఒకట్రెండు కులాలకు మాత్రమే ప్రాధాన్యత కల్పించి బీసీలందరికీ న్యాయం చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. రజకులకు ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు ఇచ్చారా ? అని ప్రశ్నించారు. రజకులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు గురై అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, వారికి ఎస్సీ హెూదా ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. దేశంలో 18 రాష్ట్రాలు 4 కేంద్ర ప్రాంతాల్లో రజకులు ఎస్సీల్లో ఉన్నారని, అలాంటప్పుడు తాము ఎందుకు బీసీల్లో ఉండాలని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు, కోకన్వీనర్లు లింగాల నాగేంద్రబాబు, చంద్రశేఖర్, ఆర్పీఎస్ఎస్ శ్రీరాములు మాట్లాడుతూ.. ఎస్సీ హెూదా విషయాన్ని సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఫైల్ చేసి రజకులకు న్యాయం జరిగే




విధంగా కృషి చేయాలని తెలిపారు. అన్ని పార్టీలు రజకులకు మభ్యపెడుతున్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని.. లేకుంటే ప్రజా పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఎస్సీ హెూదా సాధనకై ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని అది సాధించేంత వరకు ఈ కమిటీ ముందుకు సాగాలని తెలిపారు. నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ.. రజకులది న్యాయమైన డిమాండ్ అని, మాలాగే వారికి కూడా దేవస్థానాలలో సభ్యత్వం కల్పించాలని మద్దతు తెలిపారు. కమిటీ మహిళ నాయకురాలు ప్రసన్నలక్ష్మీ మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో అనేక అవమానాలకు, అక్రందనలకు గురవుతున్నారని, తక్షణమే వాటి పరిష్కారానికి ప్రత్యేక చట్టం తీసుకొని రావాలన్నారు. రజక మహిళల మాన ప్రాణాలు కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో రజక నాయకులు సిపిఐ యం.యల్ లింగప్ప, రామాంజనేయులు, టీడీపీ నాయకులు వెంకటేష్, ముస్టురు సుధాకర్, కసాపురం ఆంజనేయులు, హరికృష్ణ, నరసింహులు, శివానంద, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం..

**-అల్ ఇండియా తంజీం- ఎ- ఇన్సాఫ్ నగర సమితి పిలుపు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కుల మత రాజకీయాలను అవలంబిస్తున్న భారతీయ జనతా పార్టీని గద్దె దింపాలని అల్ ఇండియా తంజీం- ఎ- ఇన్సాఫ్ నగర సమితి సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలం లో అల్ ఇండియా తంజీం- ఎ- ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాయకులు చాంద్ బాషా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు దాదాగాంధీ పాల్గొన్నారు. జాఫర్ మాట్లాడు తూ భారత దేశంలో బీజేపీ పార్టీ అధికారంలో వచ్చినప్పటినుండి మనువాదాన్ని అనుసరిస్తోందన్నారు. కుల, మత రాజకీయాలు అవలంబిస్తున్న బీజేపీ పార్టీని త్వరలోనే గద్దె దించాలని పిలుపునిచ్చారు. లౌకికవాదం భారత దేశంలో కరువైందన్నారు. ధృవీకరణ పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం వేగవంతం చేయడానికి వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం, 2019 (సి ఏ ఏ ) అమలు కోసం నియమాలు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ముందు జారీ చేయబడే అవకాశం




ఉందన్నారు. బీజేపీను వచ్చే ఎన్నికల్లో ఓడించి భారత దేశ సార్వ భౌమత్వవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు దాదాగాంధీ మాట్లాడు తూ... సెక్యులర్ విధివిధానాలతో ఏకీభావించే పార్టీలైన టువంటి కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం పార్టీలకు ఓట్లు వేసి గెలిపించిమని కోరారు. మరొక్క సారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడితే మన భారత దేశం నాశనం తథ్యం అన్నారు. ఈ దేశ అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సెక్యులర్ పార్టీలకు ఓటు వేసి అందరికీ జాగృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లి పీరా, తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

**- జనసేన రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని జనసేన రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 49వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 42వ డివిజన్ లో పర్యటించి అక్కడ మహిళలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపన అనంతరం చర్యలు చేపట్టి డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు. ప్రజలు ఉమ్మడి కూటమికి ఓటు వేసి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని ఇవ్వాలని కోరారు. కార్యక్ర మంలో వీర మహిళలు, జనసేన నాయకులు, పాల్గొన్నారు.



# ప్రశాంతంగా అంబేద్కర్ గురుకులాల ప్రవేశ పరీక్ష

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి ఎ.మురళీ కృష్ణ తెలిపారు. మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 5 వతరగతికి 480 సీట్లకు గాను , 10,234 మంది దరఖాస్తు చేసుకోగా , 9395 మంది 92 శాతం హాజరయ్యారని తెలిపారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం 1200 సీట్ల కోసం , పరీక్షకు 5596 మంది అప్లై చేసుకోగా, 4785 మంది (85 %) పరీక్షకు హజరయినట్లు తెలిపారు. రెండు జిల్లాల కలెక్టర్లు , పోలీస్ శాఖ , ఇతర జిల్లా అధికారుల సహకా రంతో , ప్రవేశ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా సమన్వయ అధికారి తెలిపారు.



# కెజిబివిలలో ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న జిల్లాలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో (కెజిబివిలలో) 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంతో పాటు 7,8,9 తరగతుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.వరలక్ష్మి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జె.వరప్రసాద్‌రావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 12 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తులు సమర్పించాలని వారు తెలిపారు. ఆనాధలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన పిల్లలు, నిరుపేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటి వర్గాలకు చెందిన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీఎస్://ఏపీకెజిబివి.ఏపీసీఎఫ్ఎస్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ద్వారా సమర్పించాలని తెలిపారు. కేవలం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ ద్వారా సమచారం అందించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఆర్ఈటి టోల్ ఫ్రీ నెం. 18004358599 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

# మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిది

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నెహ్రూ యువ కేంద్రం, యువజన జాగృతి సొసైటీ , ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ ఎంఎస్ నగర్‌లో మహిళా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారీ శక్తి ఫిట్ నెస్ రన్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతగానో ఉపయోగపడిందని వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆడపిల్లలు సమాధి రాళ్లు కాకూడదని, ఈ దేశ భవిష్యత్తుకు పునాదిరాళ్లు కావాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థినీలకు రన్ ను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకుడు వెంకటేష్ తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలి

**- ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సార్వతిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు వివిధ వర్గాలకు డిక్లరేషన్‌లు ప్రకటించినట్లుగానే ఉద్యోగుల డిక్లరేషన్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఎస్ఈఏ) రాష్ట్ర అధ్యక్షులు నల్ల పల్లి విజయ్ భాస్కర్ ఆదివారం వివిధ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ తమ పార్టీలకు చెందిన ప్రభుత్వాలు ఏర్పడితే ఐదు ఏళ్లలో ఉద్యోగుల కొరకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారో , ఉద్యోగుల సమస్య ల పరిష్కారం కోసం ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో, సమస్య పరిష్కారం కోసం ఎంత కాల వ్యవధి అవసరమో తదితర ప్రధాన వివరాలతో కూడిన ప్రత్యేక మేనిఫెస్టో ను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులకు ప్రకటించిన డిక్లరేషన్ ను ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలు నిబద్దతతో అమలు చేస్తే ప్రధాన సమస్యలపై ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం తరచూ సమావేశాలు, చర్చలు, నిర్వహించాల్సిన అవసరం ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 11వపి ఆర్‌సి, డిఏ , ఏపిజిఎల్ఐ, పిఎఫ్ బకాయిలు, సరెండర్ లీవ్స్, టిఏ అలవెన్స్ బకాయిలు ఇలా ఉద్యోగులకు 18 వేల కోట్ల వరకు చెల్లించాల్సిన అవసరం ఉందని తెలిపారు.



# పదోన్నతిపై వెళుతున్న ఉప గ్రంథాలయ అధికారిణికి ఆత్మీయ సన్మానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఉప గ్రంథాలయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుబ్బరత్నమ్మ పదోన్నతి పై గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా వెళుతున్న సందర్భంగా ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చైర్మన్ ఎల్ఎం ఉమా మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సుబ్బా రత్నమ్మ భవిష్యత్తులో ఇంకా ఎంతో ఉన్నత పదవులు పొందాలని బాధ్యతగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమ మాట్లాడుతూ ఉద్యోగులతో వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆమె కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు వై ప్రతాపరెడ్డి, బి రవికుమార్‌నాయుడు, హెచ్ రామాంజనేయులు గోవిందు ,హెచ్ శ్రీనివాసులు ,కమ్మన్న, జయరాము ,ఇంతియాజు, శ్రీపతి విజయభాస్కర్ ,కృష్ణయ్య, వీరనారాయణరెడ్డి, వేణుగోపాల్ ,రాయుడు ,రామాంజి ,నమ్మ కావేరి ,జిఎం భాష ,కృష్ణ పాల్గొన్నారు.



# ప్రథమ చికిత్సపై యువత అవగాహన పెంచుకోవాలి

## – ఆపదలో ఉన్న వ్యక్తుల ప్రాణాలు కాపాడాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం శాఖ, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ , ప్రగతి పథం యూత్ అసోసియేన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్ క్రాస్ కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా యువతకు ప్రథమ చికిత్స పై 3 రోజుల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్ కృష్ణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి భరత్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు గరుగు బాలాజీ, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరక్టర్ సుంకర రమేష్ పాల్గొని రెడ్ క్రాస్ సొసైటి వ్యవస్థాపకులు హెన్రీ డునాండ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఎక్కువ మొత్తంలో ప్రజలు ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. వారికి సకాలంలో వైద్యం అందక ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రథమ శిక్షణ పొంది మీరు అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది అని పేర్కొన్నారు. కార్యదర్శి మోహన్ కృష్ణ పాల్గొన్న వారికి శిక్షణ ఇస్తూ, ప్రతి ఒకరు ప్రథమ చికిత్స పై శిక్షణ పొందాలి అని యువతీ యువకులకు ఆపద సమయంలో ఎలా ప్రాణాలు కాపాడాలనే విషయాలను ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో ట్రైనర్ డాక్టర్ కృష్ణవేణి,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ




కార్యదర్శి నందిత, అలేఖ్య , షేక్ చాందిని మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు శేషాద్రి, శీను రెడ్ క్రాస్ వాలంటీర్లు ముత్యాలమ్మ , కీర్తి , సాకే రాజా తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రావణిశ్రీని కలిసిన గణేష్ రాయల్

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీని ఆదివారం గణేష్ రాయల్ కలిసారు. నియోజకవర్గంలో జరుగుతున్న శంఖారావం కార్యక్రమం పై చర్చించారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## – తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కోరిన ఏపీటీఎఫ్ ప్రతినిధులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోరారు. ఆదివారం ఉరవకొండ శంఖారావం కార్యక్రమానికి హాజరైన నారా లోకేష్ ను ఏపీటీఎఫ్ ప్రతినిధులు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమక్షంలో కలిసి ఆయనకు సంబంధిత వినతిపత్రం అందజేశారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేస్తానని హామీ ఇచ్చిన జగన్ ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించారని గుర్తు చేశారు. తెదేపా కూటమి అధికారం లోకి వస్తే తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని విన్నవించారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆప్ పెన్షనర్ను,



కె.జిబివి లో పని చేస్తున్న బోధన సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగులకు 30 శాతం ఐ ఆర్ అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. విద్యా విధానంలో తీసుకొచ్చిన యాప్ ల భారాన్ని తగ్గించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నారా లోకేష్ తెదేపా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ విడపనకల్ మండల ప్రధాన కార్యదర్శి తలారి నరసింహులు, ఉరవకొండ మండల పూర్వపు అధ్యక్షులు కప్పట్రాల దాదా కలందర్, వజ్రకరూరు మండల పూర్వపు అధ్యక్షులు ఇమాంసాబ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైసీపీకి అత్యధిక మెజార్టీ తీసుకొస్తాం

### – మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అధికారం లోకి రావడంతథ్యం అని మండల సర్పం చుల సంఘం అధ్య క్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మండ లంలో నీ సర్పంచుల తో కలిసి కదిరి వైఎ స్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలవలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. సర్పంచుల సంఘం అధ్యక్షు డు దాసరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధే తనుకి శ్రీరామరక్ష అని. ముచ్చటగా మూడో సారి కదిరిలో వైఎ స్సార్సీపీ జెండా ఎగుర వేస్తామన్నారు. మండలంలో వైఎస్ఆర్ సీపీకి అత్యధిక మెజార్టీని తీసుకొ స్తామని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని గుర్తిస్తూ సమివుల్లా ను జే.సి.యస్ కన్వీనర్ గా నియమించడం హర్షనీయమన్నారు. నూతన జేసీయస్ కన్వీనర్ మాట్లాడుతూ ఇంతటి అవకాశం ఇచ్చిన కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ కు, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.



## టిడిపి బిజెపి జనసేన పార్టీలను ఓడిద్దాం

### – నియంత ప్రభుత్వ పార్టీని ఇంటికి పంపాలి
### – సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పదేళ్ల కాలం పాటు ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానంటూ దోసెడు మట్టిముంత నీళ్లు తెచ్చి అమరావతిలో వేసి ఇదే ప్రత్యేక హోదా అని ప్రజల్ని మోసం చేస్తూ రాష్ట్రానికి ఓట్లు అడగడానికి వస్తున్న ప్రధాన మోడీ కి సిగ్గు ఉందా అని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ రాజకీయాలు వ్యతిరేక ధోరణిలో ముందుకు వెళ్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ కుల మతాల పేరుతో విభజిస్తూ పాలిస్తున్న వారికి టిడిపి జనసేన పార్టీలు కొమ్ముకాస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు చేస్తున్నటు వంటి తప్పిదాలను ప్రజా ఉద్యమాలతో వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీల చట్టాన్ని అమలు చేయలేక వైఫల్యం చెందిందన్నారు. అనంత,పుట్టపర్తి జిల్లాల్లో బెల్ కంపెనీ, సెంట్రల్ యూనివర్సిటీ రాలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికలలోఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్, సిపిఐ ,సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని జాఫర్ కోరారు.





## సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

లేపాక్షి మేజర్ న్యూస్:–లేపాక్షి మండలం లోని కోడిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నియోజకవర్గ వైకాపా నాయకులు వేణు రెడ్డి భూమి పూజ నిర్వహించడం జరిగింది. అయితే రూ 5లక్షల పంచాయతీ నిధులతో సర్పంచ్ మంజునాథ అద్వర్యంలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు.అయితే ప్రతిపక్ష నాయకులు దానిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగళి ప్రీమియర్ లీగ్ టోర్నీ విజేత రావుడి రాయల్స్ జట్టు




**అగళి మేజర్ న్యూస్:**అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో జరిగిన పోటీలో రా వు డి రాయల్స్ జట్టు విజేతగా నిలిచింది. ఉల్లేకె ర భజరంగి వారియర్స్ జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. ప్రత్యర్థికి ఆరు ఓవర్లలో 8 వికెట్లను కోల్పోయి 27 పరుగుల లక్ష్యాన్ని అందించింది. తరువాత బ్యాటింగ్ కు దిగిన రా వు డీ రాయల్స్ జట్టు 8 వికెట్లను కోల్పోయి ఒక బాల్ మిగిలి ఉండగానే 27రన్ లను కొట్టి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఉమేష్ ఉల్లేకె ర బజరంగీ జట్టు, బెస్ట్ బ్యాట్స్ మెన్ గా హరీష్ అగళి.బెస్ట్ బౌలర్ గా రవి రా వు డీ రాయల్స్ జట్టు నిలిచారు. రొ ళ్ళ జడ్పిటిసి అనంతరాజు ముఖ్య అతిథిగా హాజరై రా వు డీ రాయల్స్ జట్టుకు కప్ మరియు 30 వేల నగదు బహుమతులను అందజేశారు. రన్నర్స్ కు కప్ తో పాటు15 వేల నగదు బహుమతిని అందించి సత్కరించారు. తృతీయ బహుమతిని అగళి క్రికెట్ క్లబ్ జట్టుకు కప్ తో పాటు పదివేల రూపాయలు నగదు బహుమతిని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అనంతరాజు మాట్లాడుతూ ఆర్గనైజింగ్ బాడీని అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువత ప్రతిభకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోరొళ్ళ జడ్పిటిసి అనంతరాజు,సర్పంచ్ హనుమంత రాయప్ప ఎంపీటీసీ నాగోజప్ప, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవికుమార్, కామరాజు, ఆర్గనైజర్లు గోవిందరాజు, మూర్తి, రవి, హరీష్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు..

**అనంతపురం మేజర్ న్యూస్ :** పెద్దవడగూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పెద్దవడుగూరు, లక్ష్మంపల్లి, క్రిష్టపాడు , అప్పేచర్ల గ్రామాలలో ఈరోజు కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, బి ఎస్ ఎఫ్ డీఎస్పీ సంతోష్ భట్, పెద్దవడగూరు సి.ఐ రోషన్ , ఎస్సై శ్రీనివాసులుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.



# శంఖారావం సభలు సక్సెస్

## కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండలో ఉప్పొంగిన ఉత్సాహం



























## కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవ దృశ్యమాలిక













# మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే సమసమాజ స్థాపన

- ఆ లక్ష్యంతోనే సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నారు..
- మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి శంకర నారాయణ..
- బెలుగుప్ప మండలం శీర్పిలో వైస్సార్ చేయూత కార్యక్రమం..
- మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం..



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రంలో సమసమాజ స్థాపన సాధించవచ్చునే ధ్యేయంతో సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మఒడి లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ మంత్రి శంకర్ నారాయణ అన్నారు. మండల పరిధిలోని శీర్పి గ్రామంలో ఆదివారం నాల్గవ విడత 'వైఎస్సార్ చేయూత' కార్యక్రమం నందు వారు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని ఎన్నికల మానిఫెస్టోని ఏర్పాటు చేయటమే కాకుండా ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందనన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మోసం చేసి మహిళ సంఘాలని నిర్వీర్యం చేశాడని విమర్శించారు. ఆ తరువాత ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ కింద 25 వేలకోట్లు చెల్లించి సంఘాలను నిలబెట్టాడని చెప్పారు. ప్రతి మహిళని లక్షాదికారులను చేయడమే లక్ష్యంగా జగన్ పని చేస్తున్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ పథకాల ద్వారా రూ. నాలుగు లక్షల కోట్ల రూపాయలు మహిళల ఖాతాల్లో ముఖ్యమంత్రి జమ చేసారని చెప్పారు..అనంతరం మండలంలో 2,365 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ నాల్గో విడత ద్వారా 4 కోట్ల 4 లక్షల 34 వేల రూపాయల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం మహిళలతో కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, పార్టీ మండల అధ్యక్షుడు మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, త్రిలోక్ రెడ్డి, అశోక్, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివా సులు, సహకార సంఘాల అధ్యక్షులు శివలిం గప్ప, శ్రీనివాసులు, ఎంపిడిఓ సుబ్బరాజు, వైకెపి ఏసీ రాధారాణి, మహిళ సంఘం అధ్యక్షురాలు ఉమారాణీ, ఎపిఎం ఆంజనే యులు, అశోక్ గోపాల్, బాబు, తాతప్ప, శంకర్ రెడ్డి, రామకృష్ణ, ప్రకాష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## సాయిబాబా హుండీ లెక్కింపు..

రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో కమిటీ సభ్యులు హుండీ డబ్బులు లెక్కించారు. ఆదివారం బాబా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు, రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆలయ కమిటీ అధ్యక్షులు జయంతి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు డిఈ రామాంజనేయులు, కోశాధికారి గెల్లి లక్ష్మన్న ఇతర సభ్యులతో కలిసి హుండీ లెక్కింపు చేపట్టారు. బాబాకు భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్న హుండీ డబ్బులు రూ. 3.82 లక్షలు ఉన్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ డబ్బు కమిటీ సభ్యుల తీర్మానం మేరకు ఆలయ అభివృద్ధి, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు వారు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కుమార్, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తయ్య, లక్ష్మి బజార్ లక్ష్మీనారాయణ, హబాలి యూనియన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సిద్ధం సభను వీక్షించిన నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఆదివారం మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభను మండల వైఎస్సార్సీపీ నాయకులు పార్టీ ప్రాంతీయ కార్యాల యంలో టీవీ లో వీక్షిం చారు.పార్టీ అభివృద్ధి కోసం స్థానిక నాయ కులుతో చర్చించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించడం తధ్యం అని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ బట్టి హైదర్ వలి, జడ్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, సర్పం చులు విష్ణు, యూసుఫ్, జిల్లా కార్యద ర్శిలు శ్రీధర్ రెడ్డి, నజీర్, మైనార్టీ నాయకులు భావా ఖాన్, యనమల ఆనంద్ రెడ్డి, సోమి రెడ్డి, సీనియర్ నాయకులు కళ్ళి పల్లి శ్రీనివాసులు, జేసియస్ సమివుల్లా, రామాంజి, రఫీ, ఉత్తన్న, తదితు రులు పాల్గొన్నారు.